లక్ష్యం సమస్యమీది..! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్, రీజనల్ మేనేజర్, సెల్: 63042 20819
జె.మోహన్, జనరల్ మేనేజర్, సెల్: 7093410700
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం సమస్యమీది..! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్: 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:295 గురువారం 18-12-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్లే బ్రాండ్ అంబాసిడర్లు

- 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' మన విధానం
- నిత్య విద్యార్థుల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేయాలి
- విమర్శలకు బెదిరేదీ లేదు... పీపీపీతోనే మెరుగైన వైద్య సేవలు
- 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

## పాలనపై మరింత పట్టు సాధించడానికి కలెక్టర్ సదస్సు ప్రధాన భూమిక
## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



**అమరావతి, డిసెంబర్ 17 (లక్ష్యం ప్రతినిధి) :** పాలనా సమీక్షకు కలెక్టర్ల సదస్సు కీలక భూమిక పోషిస్తోంది. మొంథా సైక్లోన్ సమయంలో వేగంగా స్పందించిన జిల్లా కలెక్టర్లందరికీ అభినందనలు అంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.విజయానందర్ జిల్లా కలెక్టర్లకు స్వాగతం పలికారు. రెండు రోజులపాటు జరిగే జిల్లా కలక్టర్లు, ఎస్పీల సమావేశం రాష్ట్ర సచివాలయంలో బుధవారం ప్రారంభమైంది. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ స్వాగతోపనయాసం చేస్తూ.. విశాఖ ఎకనామిక్ రీజియన్ సహా మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు కూడా సిద్ధం చేసుకున్నాం. ఆంధ్రప్రదేశ్ దీర్ఘకాలిక లక్ష్యాలు, జిల్లాల అభివృద్ధి,ప్రజా ఫిర్యాదుల పరిష్కారం,ప్రజల్లో సంతృప్త స్థాయి వంటి అంశాలపై ఈరెండు రోజుల సమావేశంలో చర్చించు కోవడం జరుగుతుంది. ఆరు జిల్లాల కలెక్టర్లు తాము అవలంభించిన బెస్ట్ ప్రాక్టీసెస్ ను ప్రెజెంట్ చేయబోతున్నారు. అదేవిధంగా ఇ-ఆఫీస్, ఫైళ్ళు క్లియరెన్స్, పిజిఆర్ఎస్, కేంద్ర ప్రాయోజిత పథకాలపైన చర్చించు కోవడం జరుగుతుందని పేర్కొన్నారు. వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు తదితర అంశాలపై సమీక్షించుకోనున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి కే.విజయానంద్ స్పష్టం చేశారు. అలాగే.. ఒకపై రహదారి భద్రతపై కూడా అంతా దృష్టి పెట్టాల్సి ఉంది. ఈ ఆంశంపైనా ఈసమావేశాల్లో విస్తృతంగా చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు, సిఎస్ కె.విజయానంద్, డిజిపి హరీష్ కుమార్ గుప్త, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, ఇతర ప్రభుత్వ విభాగాల ప్రధాన అధికారులు పాల్గొన్నారు.




**అమరావతి, డిసెంబర్ 17 (లక్ష్యం ప్రతినిధి) :** జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వానికి అంబాసిడర్లుగా పనిచేయాలని, ప్రభుత్వంపై సానుకూలత రావాలంటే అధికారులదే కీలకపాత్రగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఏపీ గురించే చర్చించుకునేలా... ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వసనీయత కొనసాగించేలా చూడాలని అధికారులకు మార్గదర్శనం చేశారు. పొలిటికల్ గవర్నెన్సు అనేది కీలకమని... కలెక్టర్లు తమ ప్రతిభ ద్వారా కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా చూడాలని సీఎం చెప్పారు. ప్రతీ నిమిషం తనని తాను మరింత ఉన్నతంగా తీర్చిద్దుకుంటున్నాని అధికారులకు ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో ఇక నుంచి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ఉండాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తరహా విధానాన్నే పరిపాలనలోనూ తెస్తున్నట్టు సీఎం ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరుగుతున్న 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో బుధవారం వివిధ అంశాలపై సీఎం జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు, అధికారుల పనితీరును స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సే కొలమానంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. కొన్ని జిల్లాలు అనుసరించే బెస్ట్ ప్రాక్టీసెస్ మిగతా జిల్లాల్లోనూ అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని అంశాల్లో ప్రజాప్రతినిధుల సేవలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా నిత్య విద్యార్థిగానే ఉండాలని, నిరంతరం వివిధ అంశాలను తెలుసుకుంటూ అభివృద్ధిలో భాగస్వామి కావాలని చెప్పారు. కలెక్టర్ల సదస్సులో చర్చలు మొక్కుబడిగా సాగకుండా... అర్థవంతమైన సమీక్షలు, చర్చలు జరపాలన్నారు. ప్రజల్లో సంతృప్తిని పెంచేలా పౌరసేవలను అందించాలని కలెక్టర్లను కోరారు.

### ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి

ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'ప్రజా పాలనలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలుగా ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం. ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్సులను కూడా వేగంగా పరిష్కరించి పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచండి. లిటిగేషన్లపై ప్రజల్లో చైతన్యం పెంచి వాటిని పరిష్కరించుకునేలా అవగాహన పెంచుదాం. నీటి సమస్యలు, మద్దతు ధరలు లేకపోవటం, భూ వివాదాలు, విద్యుత్ బిల్లులు ఎక్కువ రావటం లాంటి సమస్యలు కూడా గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా పెద్దఎత్తున వచ్చాయి. ఇప్పుడు మనం నీటి భద్రత తెచ్చాం, రైతులకు మెరుగైన ధరలు దక్కేలా చూస్తున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచకపోగా... తగ్గించాం. వ్యవస్థలో ఉండే లోపాలను అడ్డుగా పెట్టుకుని కొందరు పనిచేయకుండా తప్పించుకుంటున్నారు. రెవన్యూ శాఖలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఫైళ్లను పరిష్కరించుకుండా తమ వద్ద నుంచి వేరే వారికి పంపించేస్తున్నారు. ఇకపై ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి. డేటా డ్రివెన్ గవర్నెన్స్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలి. ప్రతీ శాఖ ఆన్‌లైన్ ద్వారా ఫైళ్లు నడపాలి సేవలు అందించాలి. చేసిన పనిని సామాజిక మాధ్యమాల్లో అందరూ గొప్పగా చెప్పుకునే స్థాయిలో మన చర్యలు ఉండాలి.' అని అన్నారు.

### పరిపాలనలో డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేష్ భేష్ అంటూ ప్రశంసలు

ఇళ్లు లేని పేదలు, రైతులు, మహిళలు, చిన్నారులు, యువత ఇలా అన్ని వర్గాలకు మంచి చేయడం ద్వారా ప్రజల్లో సానుకూలత వస్తుందని ముఖ్యమంత్రి సూచించారు. జీఎస్డీపీ, కేపీఐ, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేలా చర్చించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాల ద్వారా ఫలితాలు ఎలా వస్తున్నాయన్నదే ముఖ్యమని, మనం చక్కగా ప్రజలకు సేవలందిస్తున్నాం... కానీ మరింత సమర్థవంతంగా పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. లోటుపాట్లను సవరించుకుంటేనే ప్రజల్లో సంతృప్తి వస్తుందన్నారు. 5,757 మందికి కానిస్టేబుళ్లుగా నియామక పత్రాలు ఇవ్వడం చాలా సంతోషమనిపించిందని సీఎం అన్నారు. నియామకపత్రం తీసుకున్న ఓ కానిస్టేబుల్ తన ఊరికి రోడ్డు లేదని ఉప ముఖ్యమంత్రికి సమాచారం అందిస్తే... అదే వేదిక నుంచి ఆ రోడ్డుకు రూ. 3.90 కోట్లు మంజూరు చేయించామన్నారు. ఉప ముఖ్యమంత్రి వేరే రంగం నుంచి వచ్చినా... పరిపాలనలో చక్కటి పనితీరు కనబరుస్తున్నారని, మంత్రి లోకేష్ గూగుల్ డేటా సెంటర్ విశాఖకు తీసుకువచ్చారని ప్రశంసించారు. గత పాలకుల నిర్వాకం వల్ల నిర్వీర్యం అయిపోయిన కేంద్ర ప్రాయోజిత పథకాలన్నీ పునరుద్ధరించామని చెప్పారు.

### సూపర్ సిక్స్... సూపర్ సక్సెస్

'సూపర్ సిక్స్‌ను సూపర్ సక్సెస్ చేశాం. పేదలకు ఆర్థికంగా అండగా ఉండేందుకే సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చాం. సామాజిక భద్రత పెన్షన్లను మొదటి తేదీనే అందిస్తున్నాం. తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రెండు విడతల్లో ఒక్కో రైతుకు రూ.14 వేలు ఇచ్చాం. దీపం-2.0, స్త్రీశక్తి, మెగా డీఎస్సీ, కానిస్టేబుల్ ఉద్యోగాలు కూడా భర్తీ చేశాం. డ్వాక్రా, మెప్మాను ఇంటిగ్రేట్ చేస్తున్నాం. పెద్దఎత్తున గృహ నిర్మాణాలు చేపడుతున్నాం... అందరికీ ఇళ్లు అందేలా చేస్తున్నాం. పీ4 ద్వారా పేదలకు చేయూత అందించటమే లక్ష్యం. ప్రివెంటివ్, క్యురేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్ మేనేజ్మెంట్ ద్వారా వైద్యారోగ్యాన్ని ప్రజలకు అందించాలి.' అని ముఖ్యమంత్రి అన్నారు.

### వేగంగా అనుమతులు ఇవ్వడమే మన లక్ష్యం

విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అలాగే ఇప్పటివరకు రూ. 8.29 లక్షల కోట్ల పెట్టుబడులను ఎస్ఐపీబీ ద్వారా ఆమోదించామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ పెట్టుబడులతో 23 లక్షలకు పైగా ఉద్యోగాలు రాష్ట్రానికి వస్తాయని చెప్పారు. స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ హైడ్రోజన్ సిటీల ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని అన్నారు. వచ్చిన పెట్టుబడులకు అనుమతులు, భూ కేటాయింపుల విషయంలో కలెక్టర్లు కూడా వేగంగా స్పందించాలని సీఎం సూచించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి వచ్చామని... పెట్టుబడులు పెట్టేవారికి అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అన్నిరంగాల్లోనూ లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ అమలైతే జీఎస్డీపీలో 15 శాతం వృద్ధి సాధ్యమేనని సీఎం స్పష్టం చేశారు. నీటి భద్రత, ఉద్యోగాల కల్పన, అగ్రిటెక్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఈ వృద్ధిని సులభంగా సాధించవచ్చన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి సుస్థిరమైన పాలన అందిస్తున్నారని, ఇప్పుడు ప్రపంచం అంతా భారత్ గురించి ఆలోచన చేయకుండా ముందుకు వెళ్లటం లేదని సీఎం తెలిపారు. నాలెడ్జ్ ఎకానమీకి వెన్నుముక ఐటీ రంగమని... ఇందుకు అవసరమైన ఐటీ నిపుణులకు రాష్ట్రంలో లోటు లేదన్నారు.

### పీపీపీలో నిర్మిస్తే ప్రైవేట్ పరం కాదు

జిల్లాల కలెక్టర్ల సమావేశంలో పీపీపీ పద్దతిలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై సీఎం స్పష్టత ఇచ్చారు. పీపీపీ ద్వారా వైద్య సేవలు మరింత మెరగవుతాయని అన్నారు. వైద్య కళాశాలలు ప్రైవేటు పరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారని... అయితే పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతున్నా... అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయని చెప్పారు. మెడికల్ కాలేజీల నిబంధనలు కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుందని స్పష్టం చేశారు.

## జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్...

విజనరీ నేత చంద్రబాబు నేతృత్వంలో మన రాష్ట్రం ప్రాధాన్యతలను నిర్దేశించుకుని ముందుకు వెళున్నామని అన్నారు. ప్రతీ ప్రభుత్వ పాలసీ, నిర్ణయం ప్రజలను ఎంతగానో ప్రభావితం చేస్తుందని, అందుకే అత్యంత బాధ్యతా యుతమైన పాలన అందిస్తున్నామని వెల్లడించారు. క్షేత్ర స్థాయిలో వివిధ అంశాలను గుర్తించి వాటిని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అన్ని జిల్లాల కలెక్టర్లను కోరుతున్నానని, ప్రతీ జిల్లా జీఎస్డీపీ లక్ష్యాలను చేరుకుని ప్రగతి సాధించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. 2

## సంక్రాంతికి 21 లక్షల పాస్ పుస్తకాలు

- ప్రయివేట్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ల రద్దు అధికారం కలెక్టర్లకే
- రెవెన్యూ సమస్యల పరిష్కారాని జేసీలు మరింత సమయమివ్వాలి
- ప్రతి రోజూ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించాలి
- జిల్లా కలెక్టర్ల సదస్సులో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

2



**అమరావతి, డిసెంబర్ 17 (లక్ష్యం ప్రతినిధి) :** రీ సర్వే చేసిన గ్రామాల్లో వచ్చే సంక్రాంతికి 21 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామని ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని

## నిబద్ధతతో కూటమి ప్రభుత్వ లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లాలి


2

- గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యాల కల్పనే ప్రాధ్యాన్యత
- పంచాయతీరాజ్ సిబ్బంది శిక్షణలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు
- కలెక్టర్ల చొరవతో పల్లె పండుగ 1.0ను నిర్దేశిత గడువులోగా పూర్తి
- 5వ కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతి, డిసెంబర్ 17 (లక్ష్యం ప్రతినిధి) :** జిల్లా కలెక్టర్లు నిబద్ధతతో పని చేస్తూ కూటమి ప్రభుత్వ లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లాలని

## పీపీపీ విధానంలోనే ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణం



2

## రాష్ట్రంలో ఇకపై స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్

- గ్రీవెన్సుల సత్వర పరిష్కారంపై దృష్టి
- ప్రజల్లో సంతృప్త స్థాయే ప్రభుత్వానికి ముఖ్యం
- జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

2

(అమరావతి, లక్ష్యం ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్‌లో ఇక నుంచి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తరహా విధానాన్నే పరిపాలనలోనూ తెస్తున్నట్టు సీఎం ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో

## గృహ నిర్మాణ శాఖపై ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ప్రెజెంటేషన్

వచ్చే ఉగాది నాటికి 5లక్షల గృహాలను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు. నిర్మాణ దశలోని గృహాలను జియో ట్యాగింగ్ చేయడానికి మొబైల్ యాప్ ను రూపొందించడం జరిగింది.ప్రతి దశలో బిల్లు విడుదలపై మరియు ఉగాది, 2026 నాటికి ఇల్లు పూర్తి చేయడానికి లబ్ధిదారులకు తెలుగులో ఎస్ఎంఎస్ అలర్టు పంపడం జరుగుతుందని వెల్లడించారు. పిఎంఎవై 1.0 కింద 18లక్షల 61వేల 72 గృహాలు మంజూరు కాగా ఇప్పటి వరకు 9 లక్షల 90 వేల గృహాలు నిర్మాణం పూర్తి కాగా 5 లక్షల 69 వేల గృహాల నిర్మాణం ప్రోగ్రస్ లో ఉన్నట్లు అజయ్ జైన్ తెలిపారు. 2

### పర్యాటక చేపట్టిన కార్యక్రమాలు, విధానాలు, పథకాలపై ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్...

ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 2024%-%29 ప్రకారం విధివిధానాలను తప్పక అమలు చేయాలని ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ కలెక్టర్లకు వివరించారు. పర్యాటక రంగానికి ఏపీ ఉపాధి ప్రోత్సాహక విధానం కూడా అమలు చేయాలన్నారు. వ్యాపార చేసే వేగంపై దృష్టి సారించి కార్యాచరణ మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని తెలిపారు. కారవాన్ పర్యాటక విధానం, హెూమ్ స్టే మరియు బెడ్ %డ% బ్రేక్ఫాస్ట్ (బిఎండ్బీలు) విధానం, సాహస పర్యాటక కార్యకలాపాల మార్గదర్శకాలు జారీ చేసి పలు కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు.గత ఏడాది కాలంలో 27 హెూటల్ల ద్వారా 4,597 గదులను అందుబాటులోకి తెచ్చామన్నారు. గ్రామీణ మరియు సాంస్కృతిక స్టేల కోసం హెూమ్ స్టే విధానాన్ని ప్రారంభించడం జరిగిందని, మొబైల్ ప్రయాణ అనుభవాల కోసం కారవాన్ పర్యాటకాన్ని పరిచయం చేశామని చెప్పారు. 7 హబ్బు మరియు 25ం సర్క్యూట్లతో సంవత్సరం పొడవునా, బహుళ-థీమ్ పర్యాటకాన్ని ప్రోత్సహించడం 2

## ఉద్యాన పంటలే రైతులకు మరింత ఊతం


- 15 జిల్లాల నుంచి 80 శాతం జీవీఏ
- అరటి రాబడిదే అగ్రస్థానం
- తర్వాత స్థానాల్లో మిరప, మామిడి, మల్లి, టమాట
- వ్యవసాయరగంలో లక్ష్యాల సాధనకు 6 వ్యూహాత్మక సాధనాలు
- రైతన్నా మీ కోసం ద్వారా సత్ఫలితాలు
- వ్యవసాయశాఖ ఎక్స్ అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి. రాజశేఖర్

2

అమరావతి, డిసెంబర్ 17 (లక్ష్యం ప్రతినిధి) : రాష్ట్ర ఆర్థిక వృద్ధి కి వ్యవసాయ రంగంలో ప్రధానంగా ఉద్యానవన పంటలే ఊతమిస్తున్నాయని, జిల్లా కలెక్టర్లందరూ తమ జిల్లాలో ఈ రంగంపైన ప్రత్యేక దృష్టి సారించాలని వ్యవసాయశాఖ ఎక్స్ అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ సూచించారు.


## మహిళా క్రికెటర్ శ్రీచరణికి భారీ నగదు ప్రోత్సాహకం

రూ. 2.5 కోట్ల చెక్ అందజేసిన మంత్రి నారా లోకేష్



2

## ఫిజికల్ ఫైళ్లకు స్వస్తి.. ఇక అన్నీ ఈ-ఫైళ్లే



- ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైన్‌లోనే
- మొదటి ప్రాధాన్యం మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌కే
- మనమిత్రపై ప్రజల్లో అవగాహన పెంచండి
- సర్టిఫికెట్ల ఫిజకల్ వెరిఫికేషన్ కూడా అవసరం లేదు
- బ్లాక్ చైన్ టెక్నాలజీతో డిజీ వెరిఫై చేసేయొచ్చు
- కలెక్టర్లకు ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని

2

**అమరావతి, డిసెంబర్ 17 (లక్ష్యం ప్రతినిధి) :**

## ప్రభుత్వ విధులకు గైర్హాజరైన పలువురి నియామకం రద్దు
## ఉత్తర్వులు జారీ చేసిన వైద్య విద్యాశాఖ

విజయవాడ, డిసెంబర్ 17 (లక్ష్యం ప్రతినిధి) :లి ప్రభుత్వ విధులకు హాజరుకాకుండా సంవత్సరానికి పైగా అనుమతి లేకుండా గైర్హాజరైన కారణంగా, 12 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 48 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు మరియు ఇద్దరు ట్యూటర్ల సేవలను తాత్కాలికంగా రద్దు చేయాలని నిర్ణయించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య విద్యా సంచాలకులు జి. రఘునందన్ తెలిపారు. ఇందుకు సంబంధిత వైద్యులు ఎఫ్.ఆర్. రూల్ 18-%ా% మరియు ఏపీ లీవ్ రూల్స్, 1933లోని రూల్ 5-%దీ% నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించడంతో, వారు సేవల నుండి స్వచ్ఛంద రాజీనామా 3

# రాష్ట్రంలో ఇకపై స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్

(మొదటిపేజీ తరువాయి )

వివిధ అంశాలపై కలెక్టర్లకు సీఎం సూచనలు జారీ చేశారు. త్వరితగతిన ఫిర్యాదుల పరిష్కారంతో పాటు... జిల్లా కలెక్టర్లు, అధికారుల పనితీరును స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సే కొలమానంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ప్రజల్లో ప్రభుత్వం పట్ల సానుకూలత, సంతృప్తి పెరిగేలా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లదే. ఇళ్లు లేని పేదలు, రైతులు, మహిళలు, పిల్లలు, యువత ఇలా అన్ని వర్గాలకు మంచి చేయడం ద్వారా ప్రజల్లో సానుకూలత వస్తుంది. ప్రభుత్వ పాలనకు జిల్లా కలెక్టర్లే బ్రాండ్ అంబాసిడర్లుగా ఉంటారు. దీన్ని గుర్తుపెట్టుకుని కలెక్టర్లు పని చేయాలి. పొలిటికల్ గవర్నెన్స్ అనేది కీలకం. కొన్ని అంశాల్లో ప్రజా ప్రతినిధుల సూచనలు అమలయ్యేలా చూడాలి. అలాగే వారి సేవలను కూడా వినియోగించుకోవాలి. వివిధ జిల్లాల్లో అనుసరించే బెస్ట్ ప్రాక్టీసెస్ ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేయాల్సిన అవసరం ఉంది. ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్సులను కూడా వేగంగా పరిష్కరించి పారదర్శకంగా ఆన్ లైన్‌లో ఉంచండి. లిటిగేషన్లపై ప్రజల్లో చైతన్యం పెంచి వాటిని పరిష్కరించుకునేలా అవగాహన పెంచుదాం. చేసిన అభివృద్ధి పనుల్ని ప్రజలకు తెలియచేసేలా సామాజిక మాధ్యమాల్లోనూ ప్రచారం చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన పది సూత్రాలను పటిష్టంగా అమలు చేసి 15 శాతం వృద్ధి రేటు సాధనలో భాగస్వాములు కావాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

## పర్యాటక చేపట్టిన కార్యక్రమాలు, విధానాలు, పథకాలపై ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్..

(మొదటిపేజీ తరువాయి )

ప్రధాన జాతీయ పర్యాటక పథకాల క్రింద 8 ప్రాజెక్టుల సాధించామని వివరించారు. ఈవెంట్స్ క్యాలెండర్ ను రూపొందించి అన్ని జిల్లాల్లో సంవత్సరం పొడవునా ఈవెంట్లు నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేశామని రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు.

# ఉధ్యాన పంటలే రైతులకు మరింత ఊతం

(మొదటిపేజీ తరువాయి )

జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ వ్యవసాయరంగంలో సాధించాల్సిన లక్ష్యాల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం వ్యవసాయరంగంలో 16.47 శాతం వృద్ధి రేటుతో సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రూ.6,02,728 కోట్లతో 35.19 శాతం స్థూల విలువ జోడింపు (గ్రాస్ వాల్యూ యాడెడ్ -జీవీఏ) లక్ష్యమన్నారు. ఈ దిశగా జిల్లా కలెక్టర్లు దృష్టి సారించాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్మాణాత్మకంగా చేపట్టామన్నారు. దీని ద్వారా ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో జీవీఏ సాధించడానికి చేపట్టాల్సిన ప్రణాళికను క్షేత్రస్థాయిలో చేపట్టామన్నారు. దీనిద్వారా సత్ఫలితాలు సాధించబోతున్నామన్నారు. ఆయా ప్రాంతంలో జీవీఏకి ఊతమిచ్చే పంటలేవి, వాటిని సాధించడానికి చేపట్టాల్సిన చర్యలు ఏంటీ అనేది కూడా విపులంగా రూపొందించామన్నారు. ఒకేసారి మూడు సీజన్లకు సంబంధించి ఈ రబీ సీజన్ రేపు రాబోయే ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి కూడా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.

**ఉధ్యాన పంటలే కీలకం**

ప్రాథమికరంగమైన వ్యవసాయ రంగంలో ఐదు ఉప రంగాలున్నాయని, వాటిలో ఉధ్యానవన రంగం నుంచే జీవీఏ ఎక్కువగా వస్తోందన్నారు. 16 శాతం వృద్ధి రేటు ఈ రంగం నుంచి సాధించాలనేది లక్ష్యమన్నారు. ఉద్యానవన రంగం అందించే జీవీఏలోనూ 15 జిల్లాల నుంచే రూ.1,41,498 కోట్లతో 80 శాతం జీవీఏ సాధిస్తున్నామని చెప్పారు. ఇందులో అనంతపురం, సత్యసాయి, కర్నూలు, కడప, ఏఎస్ ఆర్ జిల్లాలు అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పారు. మిగిలిన 15 జిల్లాలు కూడా జీవీఏ వృద్ధి సాధనలో పురోగతి సాధించే దిశగా పనిచేయాలన్నారు.

**22 పంటల నుంచే అత్యధిక జీవీఏ**

ఉధ్యానవన రంగంలో 22 రకాల ప్రధాన పంటల నుంచే అత్యధికంగా జీవీఏ వస్తోందని తెలిపారు. వీటిలో అరటి, మిరప, మామిడి, మల్లి, టమాటాల అగ్రస్థానంలో ఉన్నాయని తెలిపారు. ఒక్క అరటి పంట రూ.31,656 కోట్లతో 17.84 శాతం జీవీఏ అందిస్తోందన్నారు. తర్వాత ఎండుమిర్చి రూ.22,474 కోట్లతో 12.67 శాతం, మామిడి రూ.14,641 కోట్లతో 8.25 శాతం, మల్లె 10,749 కోట్లతో 6.06 శాతం, టమాట రూ.9,573 కోట్లతో 5.4 శాతం జీవీఏ సాధిస్తున్నాయని చెప్పారు. మల్లెపూల సాగు ద్వారా కూడా రాష్ట్రం జీవీఏ గణనీయంగా సాధిస్తోందని తెలిపారు. కృష్ణా జిల్లాలో ఈ పూల సాగు ఎక్కువగా ఉందని, గుండుమల్లె మన రాష్ట్ర పుష్పమని, ఈ సాగును కూడా ఆయా జిల్లాల్లో ప్రోత్సహించడం ద్వారా అధిక జీవీఏ సాధించవచ్చన్నారు. అలాగే మామిడి రైతులకు మామిడి కవర్లు అందించి, నాణ్యత బాగుండేలా రైతులను ప్రోత్సహిస్తే ఇందులో మరింత ఎక్కువ జీవీఏ సాధించవచ్చన్నారు. ప్రాథమిక రంగంలో జీవీఏ వృద్ధి లక్ష్యాలు సాధించడానికి 6 వ్యూహాత్మక సాధనాలు (స్ట్రాటజిక్ లీవర్స్ ) రూపొందించామన్నారు. జిల్లా కలెక్టర్లు తమ తమ జిల్లాలో ఈ రంగంలో ఎక్కడెక్కడున్నాము, ఎక్కడ వెనుకబడ్డాము అనేది ఎప్పటికప్పుడు సమీక్షించుకుని, జీవీఏ వృద్ధి లక్ష్యాలు సాధించాలన్నారు. పాలు, మాంసం, గుడ్డు ఉత్పత్తిలో కూడా జిల్లాలు గణనీయమైన వృద్ధి సాధించాలని దానికి తగ్గట్లు వ్యూహాత్మకంగా పనిచేయాలన్నారు.

# మహిళా క్రికెటర్ శ్రీచరణికి భారీ నగదు ప్రోత్సాహకం

(మొదటిపేజీ తరువాయి )

**అమరావతి, డిసెంబర్ 17 (లక్ష్యం ప్రతినిధి):** మహిళా క్రికెటర్ శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వం తరపున నగదు ప్రోత్సాహకంగా రూ.2.5 కోట్ల చెక్ ను రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని శ్రీచరణిని అభినందించారు. క్రీడల్లో మహిళలు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వం ఎల్లప్పుడూ క్రీడాకారులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవినాయుడు, ఎండి భరణి, స్పెషల్ సిఎస్ అజయ్ జైన్ పాల్గొన్నారు.

# ఫిజికల్ ఫైళ్లకు స్వస్తి.. ఇక అన్నీఈ-ఫైళ్లే

(మొదటిపేజీ తరువాయి )

జిల్లాల్లోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ ఇకపై ప్రతి ఫైలు కూడా ఈ-ఫైలుగానే నిర్వహించాలని, జనవరి 15వ తేదీ తర్వాత ప్రజలకు అన్ని సేవలు ఆన్ లైన్‌లోనే అందించనున్నామని ఈ దిశగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఐటీ, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని సూచించారు. ఈ-ఆఫీసు, ఆర్టీజీ కార్యకలాపాలపైన ఆయన జిల్లా కలెక్టర్ల సదస్సులో పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు. ప్రభుత్వంలో దాదాపుగా అన్ని ఫైళ్లు ఈ-ఫైలు రూపంలోనే నిర్వహిస్తున్నారని అయితే జిల్లాలో ఇప్పటికీ కొన్ని కార్యాలయాల్లో కొంతమంది ఫిజికల్ ఫైళ్లు నడుపుతున్నారని తెలిపారు. ఈ విధానానికి ఇక పూర్తిగా స్వస్తి పలకాలని ఇకపై అన్ని ఫైళ్లూ ఈ ఫైళ్లుగానే నిర్వహించాలని సూచించారు. జనవరి 15వ తేదీ నుంచి ప్రజలకు ప్రభుత్వం అందించే సేవలన్నీ కూడా ఆన్‌లైన్‌లోనే అందించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ ఆన్‌లైన్‌లో అందించే సేవల్లో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సేవలందించడమే మన మొదటి ప్రాధాన్యం కావాలన్నారు. తమ పనుల కోసం ప్రజలెవ్వరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అన్ని సేవలూ మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నామన్నారు. మనమిత్రను ప్రజలు సమర్థవంతంగా వినియోగించుకుని సులభంగా సేవలు పొందేలా చూడాలని చెప్పారు. మనమిత్రపై ప్రజల్లో అవగాహన కల్పించి దీని వినియోగం పెంచేలా జిల్లాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులు ఈ అవగాహన కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొని ఆయా శాఖలకు సంబంధించి సేవలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఎంత సుభంగా పొందవచ్చో ప్రజలకు వివరించాలన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌పై తమ తమ జిల్లాలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు ప్రభుత్వం ఇచ్చే అన్ని రకాల సర్టిఫికెట్లు సులభంగా పొందవచ్చని, ప్రభుత్వానికి పన్నులు, బిల్లుల చెల్లింపు వరకు అన్నీ సులభంగా చేయొచ్చన్నారు.

**డిజీ వెరిఫై**

ప్రభుత్వం ప్రత్యేకించి డిజీ వెరిఫై అందుబాటులోకి తెచ్చిందని దీన్ని అన్ని శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిజీ వెరిఫై ద్వారా ఇకపై సర్టిఫికెట్లను ఫిజికల్‌గా తనిఖీ చేయాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని భాస్కర్ కాటంనేని చెప్పారు. ప్రభుత్వం జారీ చేసిన ప్రతి సర్టిఫికెట్‌ను బ్లాక్ చైన్ టెక్నాలజీతో తనిఖీ చేసి డిజీవెరిఫైలో పెట్టామన్నారు. ప్రజలైనా, అభ్యర్థులైన అప్‌లోడు చేసిన తమ సర్టిఫికెట్లను అధికారులు అప్పటికప్పుడే డిజీవెరిఫైలో బ్లాక్ చైన్ టెక్నాజలీలో సులభంగా తనిఖీ చేసుకోవచ్చని చెప్పారు. ప్రధానంగా ఏపీపీఎస్సీ, సంక్షేమ శాఖలు దీన్ని విస్తృతంగా ఉపయోగించుకోవచ్చని చెప్పారు. ప్రతి సారీ సర్టిఫికెట్ల కోసం అభ్యర్థులు, ప్రజలు ఎమ్మార్వో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. కొన్ని పాత మార్కుల జాబితాలను కూడా ఇప్పుడు స్కాన్ చేసి డిజిటలీకరణ చేస్తున్నామని చెప్పారు.

**ఆర్థికేతర సమస్యలు పరిష్కరించాలి**

పీజీఆర్ ఎస్ ద్వారా వచ్చే అర్జీల్లో వ్యక్తిగతమైన అర్జీల్లో ఆర్థికేతమైన అర్జీలు, ఫిర్యాదులను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని జిల్లాల్లో ఈ తరహా అర్జీల పరిష్కారంలో కొంత జాప్యం జరుగుతోందని వాటిని కూడా పరిష్కరించే దిశగా కలెక్టర్లు దృష్టి సారించాలని కోరారు.

**డేటా లేక్ సిద్ధం**

ఆర్టీజీఎస్‌లో డేటా లేక్ సిద్ధంగా ఉందని, ప్రభుత్వంలో వివిధ శాఖలు తమ పనితీరు మరింత సులభతరం చేసుకోవడానికి వీలుగా ప్రస్తుతం తాము 98 యూస్ కేసెస్ రూపొందించే ప్రయత్నం జరుగుతోందన్నారు. జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో రోజువారి పాలనకు సంబంధించి పలు సమస్యలను ఎదుర్కొంటుంటారని క్షేత్రస్థాయిలో రోజువారీ పాలన మరింత సులభతరం చేసేలా ఎలాంటి యూస్ కేసెస్ అవసరమని భావిస్తున్నారో ఆర్టీజీఎస్‌కు తెలియజేస్తే తాము ఆ దిశగా ప్రయత్నాలు చేస్తామని చెప్పారు. అలాగే అవేర్ ను ఇప్పుడు రియల్ టైమ్‌లో లైవ్ లో ఉంచామని తెలిపారు. దీన్ని జిల్లా కలెక్టర్లు నిరంతరం పరిశీలించాలని, తమ తమ జిల్లాలో భూగర్భజలాల నుంచి నీటి లభ్యత, వాతావరణం మార్పులు, సాయిల్ హెల్త్, తదితర అన్ని విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని తదనుగుణంగా వ్యవహరించాలని కోరారు.

# ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్లే బ్రాండ్ అంబాసిడర్లు

(అమరావతి - లక్ష్యం ప్రతినిధి)

సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం జరిగడిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష : వివిధ శాఖలకు చెందిన ప్రగతిపై ప్రజంటేషన్లు ఇచ్చిన ఉన్నతాధికారులు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...లి

- వ్యవసాయం, ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లలో సాధించిన త్రైమాసిక ఫలితాలపై పరీక్షలు రాసిన విద్యార్థిలా ఎదురు చూస్తాను.
- దీనికి అనుగుణంగానే అధికారులు పని చేయాలి..లక్ష్యాలను చేరుకోవాలి.
- గడచిన రెండు త్రైమాసికాల్లో మెరుగైన ఫలితాలను సాధించగలిగాం.
- ఈసారి వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నాం. మొత్తం 17 వర్టికల్స్ లో మనం ఫలితాలు సాధిస్తేనే జీఎస్డీపీ పెరుగుతుంది.
- లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ సహా వేర్వేరు రంగాల్లో ఈ ప్రగతిని సాధించాలి.
- వ్యవసాయ రంగం ఎప్పుడూ డిమాండ్ డ్రివెన్‌గా ఉండాలి.
- జీఎస్డీపీ సాధనలో ప్రణాళిక అత్యంత కీలకం. జిల్లా స్థాయిలో పక్కా ప్రణాళికలను రూపొందించుకోవాలి.
- అందుకే అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా కొన్ని ప్రాంతాలకు చేయూత ఇస్తున్నాం.
- ప్రతీ యూనిట్, ప్రతీ శాఖలో సామర్ధ్యాలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నాం
- వచ్చే కలెక్టర్ల సదస్సుకు ప్రగతిలో, కలెక్టర్లు, ఉన్నతాధికారుల పనితీరులో క్వాంటం ఇంప్రూవ్మెంట్ కనిపించాలి.
- పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయండి.
- గతంలో తెలంగాణతో పోటా పోటీగా ఉండేవాళ్లం.
- గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరింది.
- దీన్ని తిరిగి గేరప్ చేయాలి... అగ్ర స్థానానికి చేరాలి.
- 2024 తర్వాత జీఎస్డీపీ కాస్తంత మెరుగు అయ్యింది
- వ్యవసాయ రంగంపై బాగా ఫోకస్ పెట్టాలి.
- వ్యవసాయ రంగంలో ఎంత చేస్తున్నా... ఇంకా మిగిలే ఉంటుంది.
- మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ బలోపేతం చేయాలి.
- జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు మన ఉత్పత్తులను పంపేలా చేయగలిగితే వ్యవసాయ రంగం సుస్థిరత సాధిస్తుంది.
- అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయిలో పంటలు పండించాలి.
- ఉద్యాన రంగంలో కూడా భారీ ఎత్తున పెట్టుబడులు రావాల్సిన అవసరం ఉంది.
- రబీ ఖరీఫ్ రబీ మూడు సీజన్లు స్వల్ప కాలిక, ఐదేళ్ల కాలానికి మధ్య, 10 -15 ఏళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికల్ని తయారు చేసుకోవాలి.
- డిమాండ్ డ్రివెన్ పంటలు, వాటర్ సెక్యూరిటీ, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్ లాంటి పదిసూత్రాలను ఇంటిగ్రేట్ చేసుకోవాలి
- హార్టికల్చర్ విషయంలో ఏపీ నెంబర్ 1 ఉన్నాం.
- రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పూర్వోదయ కింద అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నాం.
- 2047కు ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి.
- ఏ ఒక్కరు వెనుకపడినా లక్ష్యాలను చేరుకోవటం కష్టతరం అవుతుంది.
- గేట్స్ ఫౌండేషన్, అగ్రివాచ్ లాంటి సంస్థల సేవల్ని వినియోగించుకుని రైతులకు లాభసాటిగా ఉండేలా చర్యలు తీసుకోండి.
- దేశీయంగా, అంతర్జాతీయ మార్కెట్లకు పంపేలా చర్యలు ఉండాలి.
- 60-70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు కూడా ఈ ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉంది.
- నాణ్యమైన ఉత్పత్తులను పండించేలా రైతులకు అవగాహన చైతన్యం కల్పించాలి.
- సేవల రంగంలో పర్యాటకం కూడా కీలకం.
- బాపట్లలోని సూర్యలంక లాంటి బీచ్ ల వద్ద ప్రముఖ బ్రాండ్లు వచ్చేలా చూడండి

**విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...**

-విశాఖ భాగస్వామ్య సదస్సులో చేసుకున్న ఒప్పందాలను గ్రౌండ్ చేసుకునేలా భూ కేటాయింపులు చేసుకోవాలి

-సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు దీనిపై దృష్టి పెట్టాలి.

-ఐటీ, పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ మంత్రులంతా దీనిపై ప్రత్యేక దృష్టితో ఉన్నాం.



(మొదటిపేజీ తరువాయి )

70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవలు ఆయా కళాశాలల్లోనే అందుతున్నాయని, సీట్లు కూడా పెరిగినట్టు వివరించారు. రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మించి డబ్బులు వృధా చేశారని, అవే డబ్బులతో రెండు మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయి ఉండేదని చెప్పారు. రుషికొండ ప్యాలెస్ నిర్వహణ ఇప్పుడు ప్రభుత్వానికి భారంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా పీపీపీ కింద ప్రాజెక్టులు చేపడుతోందని అన్నారు. రోడ్లను పీపీపీ ద్వారానే నిర్మిస్తున్నారని... అలాగని అది ప్రైవేటు వ్యక్తులది అయిపోతుందా అని సీఎం ప్రశ్నించారు. విమర్శలు చేస్తే భయపడేది లేదని, వాస్తవాలన్నీ ప్రజలకు తెలియ చేయాలన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పులు చాలా ఉన్నాయని, జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉండేవారని సీఎం అన్నారు. 13, 14 శాతం మేర అత్యధిక వడ్డీలతో అప్పులు తెచ్చి సమస్యలు సృష్టించారని, అనాలోచిత విధానాలతో అనవసరపు ఖర్చు పెరిగిందన్నారు. ఇప్పుడు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికతో అప్పులు రీ-షెడ్యూలు చేస్తున్నామని సీఎం అన్నారు. చివరికి గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన 70 శాతం ధ్వంసమైన రోడ్లను కూటమి ప్రభుత్వంలో మరమ్మతులు చేసి, కొత్తగా రోడ్లు వేస్తున్నామని సీఎం వెల్లడించారు.

(అమరావతి - లక్ష్యం ప్రతినిధి)

**ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు**

**- ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఆర్థిక, ఆర్థికేతర అంశాలుగా విభజించి త్వరితగతిన పరిష్కరించండి**

**-ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో కలెక్టర్లు వేగంగా స్పందించాలి.**

**-ప్రజా ఫిర్యాదులకు సంబంధించి జనవరి నుంచి జిల్లాల్లో ఆకస్మిక తనిఖీకి వస్తాను**

**-జీరో టాలరెన్సు విధానంలో ప్రజా ఫిర్యాదులు పరిష్కరించాల్సిందే**

**-గ్రీవెన్సులు తక్కువ వస్తే పాలన బాగున్నట్టే. విభాగాల వారీగా గ్రీవెన్సులపై విశ్లేషణ చేస్తాం**

**-మురుగు కాలువలను శుభ్రపరచేందుకు కార్యాచరణ చేపట్టాలి**

**-ముదు నెలల్లోగా నగరాలు, పట్టణాల్లో మురుగు కాలువలు శుభ్రపర్చాలి**

**-రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి సమస్య ఎక్కడ ఉన్నా తక్షణం జలవనరుల శాఖ పరిష్కరించాలి**

**-నీటి భద్రత గురించి మాట్లాడుతుంటే తాగునీటి సమస్యలు తలెత్తే పరిస్థితి ఉండకూడదు**

**-వచ్చే త్రైమాసికానికి జీరో గ్రీవెన్సులు ఉండేలా చర్యలు చేపట్టాలి**

# సంక్రాంతికి 21 లక్షల పాస్ పుస్తకాలు

(మొదటిపేజీ తరువాయి )

సత్యప్రసాద్ తెలిపారు. రీ సర్వే 2.0ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని, అయితే రెండు లక్షల వరకు ఉన్న జాయింట్ ఎల్పీఎంలను సబ్ డివిజన్ చేయించుకునేలా రైతులను, భూయజమానులను చైతన్య వంతులను చేయాలని కలెక్టర్లను కోరారు. బుధవారం సచివాలయంలో ప్రారంభమైన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో మంత్రి అనగాని సత్యప్రసాద్ స్వాగతోపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా వస్తున్న ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించాలని అన్నారు. ఫిర్యాదులు ఒక్క సోమవారం రోజు మాత్రమే సేకరించే విధంగా కాకుండా ప్రతిరోజూ ప్రజల నుండి తీసుకునేలా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి జాయింట్ కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని, వారు ఎక్కువ సమయం కేటాయించాలని చెప్పారు. భూముల రీ క్లాసిఫికేషన్ పై దాదాపు లక్ష ఫిర్యాదులు వచ్చాయని, వాటన్నింటినీ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇటీవల కాలంలో రెవన్యూ వ్యవస్థలో చాలా సంస్కరణలు తీసుకొచ్చామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ భూములు అక్రమ రిజిస్ట్రేషన్ జరిగితే కలెక్టర్లకు వాటిని రద్దు చేసే అధికారం ఇచ్చామని, ప్రయివేట్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్లను రద్ద చేసే అధికారం కూడా కలెక్టర్లకు ఇస్తూ త్వరలో మార్గదర్శకాలు విడుదల చేస్తామని చెప్పారు. రాష్ట్ర ఆదాయం పెంపుదల కోసం వివిధ కంపెనీలకు, ప్రాజెక్టులకు ఇచ్చిన భూముల వినియోగం ఎలాఉందో కలెక్టర్లంతా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. గత 18 నెలల కాలంలో 20 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులను ఆకర్షించడం ఒక చరిత్ర అని, అది కూటమి ప్రభుత్వం సమిష్టి నాయకత్వంతోనే సాధ్యమైందని అన్నారు. ఈ పెట్టుబడులను వెనువెంటనే గ్రౌండ్ చేయించి మన యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు అందరూ ఒక టీమ్ గా కష్టపడాల్సి ఉందన్నారు. ప్రతీ ఇంటికీ సంపద, సంక్షేమం చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలంతా ప్రభుత్వం అంటే కలెక్టర్లే అనుకుంటారని, అందుకే అత్యంత



జాగ్రత్తగా పాలన అందించాలన్నారు. కొందరు నేతలు దొంగతనాల్ని కూడా సమర్థిస్తున్నారని, అలాంటి వారి పట్ల ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# నిబద్ధతతో కూటమి ప్రభుత్వ లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లాలి

(మొదటిపేజీ తరువాయి )

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేశారు. గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం ప్రాధాన్యంగా తీసుకున్నామనీ, అడవి తల్లి బాట పేరుతో చేపట్టిన ఈ ప్రాజెక్టును సంబంధిత జిల్లాల కలెక్టర్లు సమర్థంగా అమలు చేస్తున్నారన్నారు. బుధవారం ఉదయం రాష్ట్ర సచివాలయంలో5వ కలెక్టర్ల సదస్సులో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రివర్గ సహచరులు, ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ “రాష్ట్ర అభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న కలెక్టర్లకు అభినందనలు. భవిష్యత్తులోనూ కూటమి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సేవలందించాలి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పల్లె పండగ 1.0 పనులను గడువులోపు పూర్తి చేయగలిగామన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నరేగా నిధులతో గత ఏడాది చేపట్టిన పల్లె పండుగ 1.0 ద్వారా గ్రామాల్లో 4 వేల కిలోమీటర్ల మేర సిమెంటు రోడ్లు నిర్ణీత సమయానికి పూర్తి చేయగలిగాం. రైతులకి అండగా 22,500 మినీ గోకులాలు, 15 వేల నీటి తొట్టెలు, 1.2 లక్షల ఫామ్ పాండ్స్ నిర్మించాం. సకాలంలో పనులు పూర్తి చేయగలిగాము. 2025 %-% 2026 ఆర్థిక సంవత్సరానికి 41.12 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించాం. మొత్తం 15.95 కోట్ల పని దినాల ద్వారా రూ. 4,330 కోట్ల వేతనాల రూపంలో చెల్లించాం. మెటీరియల్ కాంపోనెంట్ కింద మరో రూ. 1,056.85 కోట్లు బిల్లుల రూపంలో చెల్లించాం. ఇది గ్రామీణ ప్రజలకు ఆర్థిక చేయూతను ఇచ్చింది.

**స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది**

గ్రామ పంచాయతీల స్వయం ఆదాయార్జన మార్గాలపై కూడా దృష్టి సారిస్తాం. టాక్స్, నాన్ టాక్స్ అసైన్మెంట్లు డిజిటలైజ్ చేసే కార్యక్రమంపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టిపెట్టాలి. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ శిక్షణ కార్యక్రమాల్లో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచాం. ఉద్యోగుల సామర్థ్యం పెంపుకి ఈ శిక్షణా తరగతులు ఎంతగానో తోడ్పడ్డాయి. గ్రామ స్థాయిలో ఎప్పటికప్పుడు పాలనా సామర్థ్యాల పెంపు కోసం కలెక్టర్లు కృషి చేయాలి. జూన్ నెలలో తీసుకువచ్చిన స్వచ్ఛ రథం కార్యక్రమం సత్ఫలితాలనిస్తోంది. జూన్ లో ఒక యూనిట్ తో ప్రారంభించగా నేటికి ఆ సంఖ్య 25కి చేరింది. పీఎం జన్మన్ పథకం, నరేగా సాయంతో మారుమూల గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టాం. రహదారుల నిర్మాణానికి అవసరం అయిన అటవీ అనుమతుల వ్యవహారంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ 9కి 9 అనుమతులు పూర్తి చేసి 100 శాతం స్ట్రయిక్ సాధించారు. అల్లూరి జిల్లా కలెక్టర్ 88కి 79 పనులకు అనుమతులు క్లియర్ చేశారు. అడవి తల్లి బాట పనులపై కలెక్టర్లు శ్రద్ధ చూపుతున్నారనడానికి ఇది నిదర్శనం. మరింత ఉత్సాహంగా పని చేస్తూ నిబద్ధతతో ప్రజలకు సేవలు అందించాలి” అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అన్నారు.

# పీపీపీ విధానంలోనే ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణం

(మొదటిపేజీ తరువాయి )

**- తేల్చి చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**- ప్రభుత్వమే నిబంధనలు పెడుతుంది... ప్రభుత్వమే నిర్దేశిస్తుంది**

**- పీపీపీ పద్దతిన రోడ్ల నిర్మాణం చేపడితే... ప్రైవేట్ రోడ్లు అవుతాయా..?**

**- విమర్శలకు భయపడం.. ప్రజలకు వాస్తవాలు చెబుతాం..**

**- కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు**

**అమరావతి, డిసెంబర్ 17 (లక్ష్యం ప్రతినిధి) :** పీపీపీ పద్దతిన నిర్మిస్తున్న మెడికల్ కాలేజీలపై జరుగుతున్న దుష్ప్రచారంపై సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టత ఇచ్చారు. పీపీపీ పద్దతిలో మెడికల్ కాలేజీలను నిర్మిస్తున్నా... అవి ప్రభుత్వ కాలేజీల పేరుతోనే నడుస్తాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బుధవారం 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు మెడికల్ కాలేజీల నిర్మాణంపై స్పందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."పీపీపీ ద్వారా మెరుగ్గా సేవలు అందుతాయి. వైద్య కళాశాలలు ప్రైవేటు పరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారు. పీపీపీ పద్దతిలో మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నా... అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయి. మెడికల్ కాలేజీల నిబంధనలు కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుంది. 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవలు ఆయా కళాశాలల్లో అందుతాయి, సీట్లు కూడా పెరుతాయి. రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మించి డబ్బులు వృధా చేశారు. ఆ డబ్బు ఉంటే రెండు మెడికల్ కాలేజీలను నిర్మించుకునేవాళ్లం. రుషికొండ ప్యాలెస్ ఇప్పుడు ఓ వైట్ ఎలిఫెంట్‌గా మారింది. కేంద్ర ప్రభుత్వం కూడా పీపీపీ కింద ప్రాజెక్టులు చేపడుతోంది. విమర్శలు చేస్తే భయపడేది లేదు. వాస్తవాలన్నీ ప్రజలకు తెలియాలి. రోడ్లను పీపీపీ ద్వారానే నిర్మిస్తున్నారు. కానీ అవి ప్రైవేటు వ్యక్తులది అయిపోతాయా?"అని చంద్రబాబు ప్రశ్నించారు.

# పోష్ - 2013 చట్టంపై ప్రతి ఒక్క విద్యార్థినికి అవగాహన అవసరం

**- ఇబ్బంది పెడితే భయపడకుండా వెంటనే తెలియజేయాలిలి**
**- రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డా. రాయపాటి శైలజ**

శ్రీకాకుళం, డిసెంబర్ 17 (లక్ష్యం ప్రతినిధి) : లైంగిక వేధింపులను ఎదుర్కొనేందుకు మహిళలకు చట్టాలపై అవగాహన అత్యంత కీలకం, భయం వల్ల మౌనం పాటించకుండా ధైర్యంగా ముందుకు రావాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డా. రాయపాటి శైలజ పిలుపునిచ్చారు. మహిళలు, బాలికలు గౌరవం, భద్రతతో జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిన మౌళిక హక్కని అన్నారు. ఎచ్చెర్ల ఐఐఐటి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన పోష్, లైంగిక వేధింపులపై అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లైంగిక వేధింపులు అనేవి కేవలం శారీరకమే కాకుండా, మాటలు, సంకేతాలు, అసభ్య వ్యాఖ్యలు, మెసేజ్‌లు, సోషల్ మీడియా ద్వారా కూడా జరుగుతాయని విద్యార్థులకు వివరించారు. గుడ్ టచ్ %-



% బ్యాడ్ టచ్ పట్ల స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు. పని చేసే ప్రదేశాల్లో లైంగిక వేధింపులను నిరోధించేందుకు 2013లో %ూూూ౦% చట్టం అమలులోకి వచ్చింది, ప్రతి సంస్థలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు తప్పనిసరి. కమిటీలు బలంగా పనిచేస్తేనే భయరహిత వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన మహిళపై ఒత్తిడి, బెదిరింపులు, ప్రతీకార చర్యలు తీసుకోవడం చట్టరీత్యా నేరమని, మహిళా కమిషన్ ఫిర్యాదుదారుల గోప్యత, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, విద్యార్థులు అవగాహన పొందేలా సెమినార్లు, వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇబ్బంది ఏదైనా ఉంటే తప్పకుండా తెలియజేయాలని, మహిళా కమిషన్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యాశాఖ ఛైర్మన్, ఎచ్చెర్ల ఐఐఐటి ఛాన్సలర్ ప్రొఫెసర్ కొత్తా మధుమూర్తి, ఐఐఐటి డైరెక్టర్ కె. బాలాజీ, పరిపాలనాధికారి డా. రామకృష్ణ, డీన్ డా. శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగంలో సరికొత్త అధ్యాయం



**- అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియాతో పర్యాటక శాఖ ఎంవోయూలి**
**- విశాఖలో 2026 ఫిబ్రవరి 13, 14 తేదీల్లో "ఏడీటీవోఐ నేషనల్ టూరిజం మార్ట్ 2025ష**
**- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

**అమరావతి, డిసెంబర్ 17 (లక్ష్యం ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని దేశీయంగా అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా సహకారంతో 2026 ఫిబ్రవరి 13, 14 తేదీల్లో విశాఖపట్నం వేదికగా 'ఏడీటీవోఐ నేషనల్ టూరిజం మార్ట్ 2025' నిర్వహించనున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. బుధవారం వెలగపూడి సచివాలయం రెండవ బ్లాక్ లోని తన కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ఏడీటీవోఐ ప్రతినిధులతో ఎంవోయూ (అవగాహన ఒప్పందం) కుదుర్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశీయ పర్యాటక రంగంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎంవోయూ కుదుర్చుకున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అద్భుతమైన తీరప్రాంతం, మెరుగైన మౌలిక వసతులు కలిగిన విశాఖ నగరం ఈ జాతీయ స్థాయి ఈవెంట్‌కు ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమన్నారు. రాష్ట్రంలోని కోస్టల్ టూరిజం, ఆధ్యాత్మిక క్షేత్రాలు, చారిత్రక కట్టడాలు, ఎకో-అడ్వెంచర్ టూరిజం, ఏజెన్సీ ప్రాంతాల పర్యాటకాన్ని జాతీయ స్థాయిలో ప్రదర్శించడానికి ఇది ఒక గొప్ప వేదికని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ మార్ట్‌లో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ టూర్ ఆపరేటర్లు, హోటల్ యజమానులు, డెస్టినేషన్ ప్రమోటర్లు, పర్యాటక రంగ వాటాదారులు, ట్రావెల్ నిపుణులు పాల్గొంటారని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఈవెంట్ బీ2బీ నెట్‌వర్కింగ్ సెషన్లు,గమ్యస్థానాల ప్రదర్శనలు, వ్యాపార సమావేశాలు, ప్యానెల్ చర్చలు, పర్యాటక ప్రాంతాల సందర్శన కార్యక్రమాల ద్వారా స్థానిక పర్యాటక వాటాదారులకు జాతీయ స్థాయిలో వ్యాపార సంబంధాలు ఏర్పడతాయని తాము భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అపారమైన, వైవిధ్యభరితమైన పర్యాటక అవకాశాలను ప్రదర్శించడానికి ఇదొక అద్భుతమైన వేదికగా నిలుస్తుందని వెల్లడించారు. ఈ చొరవ వల్ల రాష్ట్రానికి పర్యాటకుల రాక పెరగడమే కాకుండా, స్థానికులకు ఉపాధి అవకాశాలు, దీర్ఘకాలిక వ్యాపార సంబంధాలు మెరుగుపడతాయని, జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు మాట్లాడుతూ.. దేశీయ పర్యాటకాన్ని బలోపేతం చేయడం, అంతగా ప్రాచుర్యం లేని పర్యాటక ప్రాంతాలను ప్రోత్సహించడం, వెలుగులోకి తీసుకురావడం, స్థానిక వర్గాలకు స్థిరమైన పర్యాటక వృద్ధి, ఉపాధి అవకాశాలను కల్పించడం తమ అసోసియేషన్ లక్ష్యమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు పర్యాటక శాఖ కూడా బాధ్యతాయుతమైన, సమగ్రమైన పర్యాటక వృద్ధిని సాధించేందుకు జాతీయ సంఘాలతో కలిసి పనిచేస్తామని పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో జరగనున్న ఈ అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా నేషనల్ టూరిజం మార్ట్ 2025 ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశంలోని అత్యంత డైనమిక్, భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా ఉన్న పర్యాటక కేంద్రంగా మార్చడంలో ఒక మైలురాయిగా నిలుస్తుందనడంలో అతిశయోక్తి లేదు. కార్యక్రమంలో పర్యాటక శాఖ స్పెషల్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, ఏపీటీఏ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, ఏపీ సృజనాత్మక సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, కమ్యూనికేషన్ ఆఫీసర్ పద్మారాణి, అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ వేద్ ఖన్నా, వైస్ ప్రెసిడెంట్ ఆశిష్, ట్రావెల్ మార్ట్ సీఈవో విజయ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ స్టీల్ ప్లాంట్ లో సరికొత్త రికార్డు

**- ఒకే రోజులో 21,012 మెట్రిక్ టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి**
**- అపోహలు వీడి వాస్తవాలు చూడాలి.**
**- గాజువాక ఎమ్మెల్యే పల్లా.**

**విశాఖపట్నం, డిసెంబర్ 17(లక్ష్యం న్యూస్)**

రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ చరిత్రలో తొలిసారిగా ఒకే రోజులో 21,012 మెట్రిక్ టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి సాధించడం విశాఖ స్టీల్ ప్లాంట్ సాధించిన ఘన విజయమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. డిసెంబర్ 14, 2025న ఈ ఘనత సాధించడం ద్వారా విశాఖ స్టీల్ ప్లాంట్ తన రోజువారీ స్థాపిత సామర్థ్యాన్ని 100 శాతం మించి ఉత్పత్తి చేయగలిగిన కీలక మైలురాయిని అధిగమించిందన్నారు. డిసెంబర్ 2025 నెలలో రోజుకు సగటున సుమారు 19,450 మెట్రిక్ టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి నమోదు కావడం, అంటే దాదాపు 92 శాతం పూర్తి సామర్థ్యానికి చేరుకోవడం ఆర్ఐఎన్ఎల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్ స్థిరత్వానికి స్పష్టమైన నిదర్శనమని పల్లా తెలిపారు. ముడి పదార్థాల సరఫరా మెరుగుదల, ఉత్పత్తి క్రమశిక్షణ, సమర్థవంతమైన నిర్వహణ వల్లే ఈ పురోగతి సాధ్యమైందని పేర్కొన్నారు. స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవనానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తోందని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. 1998లో విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటీకరణ నుంచి తప్పించేందుకు తెలుగుదేశం పార్టీ చేసిన కృషి చరిత్రలో నిలిచిందని, అలాగే 2025లో కూడా ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా కూటమి ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గతంలో వెయ్యికి పైగా కాంట్రాక్టులు ఉండేవని, ప్లాంట్‌పై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రస్తుతం 42 విభాగాలకు 42 కాంట్రాక్టర్లు మాత్రమే ఉండేలా వ్యవస్థను సరళీకృతం చేశామని వివరించారు. దీనిని ప్రైవేటీకరణగా చిత్రీకరించడం పూర్తిగా తప్పుడు ప్రచారం మాత్రమేనని పల్లా ఖండించారు.

కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.11,440 కోట్లు, రాష్ట్ర



ప్రభుత్వం నుంచి రూ.2,600 కోట్లు కలిపి మొత్తం రూ.14,000 కోట్లకు పైగా నిధులు సమకూర్చి ప్లాంట్‌కు ఆర్థిక ఊపిరి అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ నిధులతో ముడిసరుకు, విద్యుత్, నీటి అవసరాలు తీర్చేలా స్పష్టమైన భరోసా కల్పించామని తెలిపారు. అటల్ బిహారీ వాజ్‌పేయి గారు ప్రధాని ఉన్న సమయంలో విశాఖ ఉక్కు ప్లాంట్ కష్టాల్లో ఉన్నప్పుడు రూ.1,350 కోట్లు సమకూర్చి కాపాడిన చరిత్రను గుర్తు చేస్తూ, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గారు, ఎంపీ భరత్ , అలాగే ప్రధాని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం సహకారంతోనే ప్లాంట్ మళ్లీ లాభదాయక దిశగా పయనిస్తోందని వివరించారు.

హాట్ మెటల్‌ను పారవేస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అసత్యమని పల్లా ఘాటుగా ఖండించారు. పారవేస్తున్నది హాట్ మెటల్ కాదు.. స్లాగ్ మాత్రమే అని, హాట్ మెటల్ నుంచి వేరుచేసి స్లాగ్‌ను తొలగించడం ఉత్పత్తి ప్రక్రియలో సహజంగా జరిగే నిరంతర చర్య అని స్పష్టం చేశారు. నిజంగా హాట్ మెటల్‌ను పారవేస్తే, ఒకే రోజులో 21,012 మెట్రిక్ టన్నుల రికార్డు ఉత్పత్తి ఎలా సాధ్యమవుతుందో చెప్పాలని ప్రశ్నించారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలోనే ప్లాంట్‌పై రూ.38 వేల కోట్ల అప్పుల భారం మోపారని పల్లా శ్రీనివాసరావు ఆరోపించారు. ఉత్పత్తి లేకుండానే కూర్చోబెట్టి జీతాలు ఇవ్వడం, ఎక్కడికక్కడ అప్పులు చేసి సంస్థను నిర్వీర్యం చేయడం ద్వారా విశాఖ ఉక్కు ప్లాంట్‌ను సంక్షోభంలోకి నెట్టిన బాధ్యత ఎవరిదో ప్రజలు ఆలోచించాలని అన్నారు. దేశంలో ఎక్కడైనా రాష్ట్ర ప్రభుత్వాలు పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్‌లకు నిధులు ఇవ్వని పరిస్థితుల్లో, కూటమి ప్రభుత్వం రూ.2,600 కోట్లు ఇవ్వడం చారిత్రక నిర్ణయమని స్పష్టం చేశారు. వైఎస్సార్సిపి నాయకులు, కొన్ని యూనియన్లు వాస్తవ పరిస్థితులను పూర్తిగా అర్థం చేసుకోకుండా తప్పుడు ప్రచారాలు, అపోహలు సృష్టిస్తూ అనవసర వివాదాలకు తెరలేపుతున్నాయని పల్లా విమర్శించారు. ప్రత్యక్షంగా ప్రైవేటీకరణకు మద్దతు ఇవ్వకపోయినా, సంస్థను సక్రమంగా నడవనీయకుండా గత వైఎస్ఆర్సిపి శైలి విధానాల వైపు మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. దీని వల్ల గోస్ట్ ఉద్యోగులు, వేతనాల అసమానతలు వంటి పాత సమస్యలు మళ్లీ తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. యూనియన్లు రాజకీయ ఆజెండాలతో సమ్మెలు, రచ్చలు చేస్తే అదే ప్రైవేటీకరణకు అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తుందని స్పష్టం చేశారు. పాలనా దిశలో సహకారం ఉంటేనే ప్లాంట్ ప్రభుత్వ రంగంలో కొనసాగి, ఉద్యోగాలు కాపాడబడతాయని, రివైవల్ నిధులు సమర్థవంతంగా వినియోగించబడతాయని పల్లా గారు తెలిపారు. స్టీల్ ప్లాంట్ నడిస్తేనే ఉద్యోగాలు వస్తాయి.. ఈ మౌలిక సత్యాన్ని మరిచి మాట్లాడటం ఎంతవరకు సమంజసం? ప్రైవేటీకరణ అంటున్నారు.. అయితే కొనడానికి ముందుకొచ్చే ప్రైవేట్ కంపెనీ ఏదో చెప్పగలరా? అని పల్లా శ్రీనివాసరావు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం చేయాల్సినదంతా చేసిందని, ఇకనైనా యూనియన్ నాయకులు, వర్కర్లు, నిర్వాసితులు నిజానిజాలు తెలుసుకుని మేనేజ్‌మెంట్‌కు సహకరిస్తేనే విశాఖ ఉక్కు ప్లాంట్ భవిష్యత్తు భద్రమవుతుందని ఆయన స్పష్టం చేశారు.

# వెల్దుర్తిలో సోలార్ ప్లాంట్‌కు భూముల పరిశీలన

**మాచర్ల డిసెంబర్ 17: లక్ష్యం న్యూస్**

వెల్దుర్తి మండల కేంద్రమైన వెల్దుర్తి లో పీఎం కుసుమ (సోలార్ ప్లాంట్) ఏర్పాటుకు సంబంధించి బుధవారం రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) క్షేత్రస్థాయిలో పర్యటించారు. వెల్దుర్తి గ్రామ పరిధిలోని 65 ఎకరాల ప్రభుత్వ భూమితో పాటు, రెవిన్యూ పరిధిలోని మరో 12 ఎకరాల భూమిని ఆయన స్వయంగా పరిశీలించారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ఈ భూములు ఎంతవరకు అనుకూలంగా ఉంటాయనే అంశంపై అధికారులతో చర్చించారు. అనంతరం, మాజీ సైనికుల కోటా కింద కేటాయించేందుకు వెల్దుర్తి రెవిన్యూ పరిధిలోని సర్వే నంబర్ 1291లో ఉన్న నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా ఆర్డీవో తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తహశీల్దార్ కె. రాజశేఖర్ నాయక్, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఎం. లక్ష్మీ నారాయణ, మండల సర్వేయర్ జి. శ్రీనివాసరావు, వీఆర్వో ఇన్‌ఛార్జ్ భవాని, వీఎస్ నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రయువ సంకల్ప్ 2కే 25కు మంత్రి లోకేష్‌కు ఆహ్వానం

**ఈ నెల 20న కేఎల్‌యూ యూనివర్సిటీలో డిజిటల్ మారథాన్ ముగింపు**

**అమరావతి, డిసెంబర్ 17 (లక్ష్యం ప్రతినిధి) :** రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఆంధ్ర యువ సంకల్ప్ 2%ఎ%25" డిజిటల్ మారథాన్ ముగింపు కార్యక్రమాన్ని ఈ నెల 20న కేఎల్‌యూ యూనివర్సిటీలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనాలని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను మంత్రి మండిపల్లి ఆహ్వానించారు. యువత ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తూ వికసిత్ భారత్%-%2047 లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విజేతలకు నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు, ఎంపికైన వారికి ఆంధ్ర యూత్ బ్రాండ్ అంబాసడర్%-%2025గా అవకాశం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు.

# ప్రభుత్వ విధులకు గైర్హాజరైన పలువురి నియామకం రద్దు

## ఉత్తర్వులు జారీ చేసిన వైద్య విద్యాశాఖ

(మొదటిపేజీ తరువాయి )

ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.ఎంఎస్ నెం.128 మరియు 129 (ఫైనాన్స్%-ఖీ=.×% శాఖ), తేదీ 01-06-2007 అనుగుణంగా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత వైద్యులకు "సేవలు ఎందుకు రద్దు చేయకూడదు" అనే అంశంపై షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని, ఆ నోటీసులను డీఎంఈ అధికార వెబ్‌సైట్ లో ఉంచడంతో పాటు, సంబంధిత మెడికల్ కాలేజీలు మరియు బోధనా ఆసుపత్రుల నోటీస్ బోర్డులపై కూడా ప్రదర్శించినట్లు తెలిపారు. షోకాజ్ నోటీసులు అందుకున్న వైద్యులు తమ వివరణను ఈ నెల 31వ తేదీ సాయంత్రం 5.30 గంటల లోపు విజయవాడ, హనుమాన్‌పేటలో ఉన్న డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో వ్యక్తిగతంగా హాజరై సమర్పించాలని సూచించారు. నిర్ణీత గడువులో వివరణ సమర్పించని పక్షంలో, వారి సేవలను పూర్తిగా రద్దు చేయడం జరుగుతుందని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ జి.రఘునందన్ తెలిపారు.

# పట్టు రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

## -పెండింగ్ స్టేట్ షేర్ నిధుల విడుదలతో పట్టు పరిశ్రమకు ఊపిరి
## -మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి, డిసెంబర్ 17 (లక్ష్యం ప్రతినిధి) :** కూటమి ప్రభుత్వం పట్టు రైతుల పక్షాన అండగా నిలిచి, గత ప్రభుత్వ హయాంలో, ప్రభుత్వ సహాయం అందక , నిర్లక్ష్యం పాలైన పట్టు రైతులకు పెండింగ్ నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సిల్క్ సమగ్ర%-%2 పథకం కింద 2023%-24, 2024-%25 సంవత్సరాలకు సంబంధించిన వివిధ పథకం ల కోసం పట్టు పరిశ్రమల శాఖకు రాష్ట్ర వాటా (మ్యాచింగ్ స్టేట్ షేర్ ) గా రూ.14 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ మొత్తంలో నుంచి రూ.13 కోట్ల 75 లక్షల రూపాయలకు సంబంధించిన బిల్లులు గుంటూరు పే అండ్ అకౌంట్స్ కార్యాలయానికి సమర్పించగా, లబ్ధిదారులకు నేరుగా చెల్లింపులు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. 2021%-%22 సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న స్టేట్ షేర్ నిధులను క్లియర్ చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా రైతుల కోసం పనిచేసే ప్రభుత్వం తమదని ఆయన స్పష్టం చేశారు. ఈ నిధుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 13,663 మంది సిల్క్ రైతులు లబ్ధి పొందారని, మల్బరీ తోటల అభివృద్ధి, పట్టు పురుగుల పెంపక షెడ్లు, కిసాన్ నర్సరీలు, డిస్‌ఇన్‌ఫెక్టెంట్లు, రీరింగ్ పరికరాల సరఫరా, ట్విస్టింగ్ యూనిట్లు, బేసిన్ మౌంటెడ్ రీలింగ్ యూనిట్లు, %ూూ=వీ% కార్యక్రమాలు, ప్రైవేట్ గ్రైనేజ్‌ల ఏర్పాటు వంటి అనేక భాగాల కింద వ్యయం చేసినట్లు తెలిపారు. సకాలంలో నిధుల విడుదలతో పట్టు పరిశ్రమ రంగానికి కొత్త ఉత్సాహం లభించిందని, సిల్క్ రైతుల ఆదాయం పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పట్టు రైతులకు, పట్టు రీలర్లకు అన్ని విధాలా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.

# సంక్షోభం నుండి వ్యవసాయ రంగాన్ని పరిరక్షించుకుందాం



**గుంటూరు డిసెంబర్ 17( లక్ష్యం న్యూస్ )**

దేశంలో వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలో చిక్కుకుందని రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు వి .కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. గుంటూరులోని గీతా రెసిడెన్సి లో బుధవారం వివిధ రైతు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర అధ్యక్షత వహించారు. కృష్ణయ్య తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ వ్యవసాయ రంగాన్ని నిలబెట్టుకునేందుకు రైతులను సంఘటిత పరచాలని ఆ దిశగా ఉద్యమాలను రూపొందించాలని కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా గుంటూరులో జనవరి 29, 30, 31, ఫిబ్రవరి ఒకటవ తేదీన జరగనున్న అఖిలభారత కిసాన్ సమితి (ఏ.ఐ.కె.ఎస్)జాతీయ సమావేశాల్లో ఉద్యమ కార్యాచరణ పై చర్చించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కృష్ణయ్య తెలిపారు. దేశంలో వ్యవసాయం క్రమంగా కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి పోతున్న తరుణంలో దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ నాయకులు ఈ సమావేశానికి హాజరై తీసుకోనున్న నిర్ణయాలు తీర్మానాలు కీలకంగా మారను ఉన్నాయని ఆయన తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులకు ధరలు లేకుండా వినియోగదారులపై అదనపు భారం మోపే విధంగా జరుగుతున్న ఒక పెద్ద కార్పొరేట్ మాఫియాను నియంత్రించేందుకు రైతాంగం మరో పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరలు ప్రకటించిన ఆచరణలో అవి అమలు కావడం లేదన్నారు. మద్దతు ధరలు రానప్పుడు రైతులు ఆదుకునేందుకుఇందుకు సంబంధించి ఎటువంటి నిధులు కేటాయించడం లేదన్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమును కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. గత రెండేళ్ల కాలంలో వివిధ పంటలు నష్టపోయిన రైతులకు ఎటువంటి సాయం అందలేదన్నారు. పెట్టుబడులు పెరగటం ఆదాయం తగ్గిపోవడంతో రైతులు వ్యవసాయం ఎలా చేయాలో పాలు పోవడం లేదన్నారు. రైతులకు బ్యాంకుల నుంచి తగిన చేయుట కొరబడిందన్నారు. కార్పొరేట్ శక్తులకు దేశవ్యాప్తంగా ఎదెచ్చగా రుణమాఫీలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో గత రెండేళ్లుగా పత్తి ,మిర్చి ,వరి మరి ఏ ఇతర పంటలకి గిట్టుబాటు ధరలు లేవన్నారు. దేశవ్యాప్తంగా యువ రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించడం లేదన్నారు. రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు జరగగా ఈ చట్టాలను వెనక్కి తీసుకొని కేంద్ర ప్రభుత్వం తిరిగి దొడ్డిదారిలో వీటిని అమలు చేస్తుందని తెలిపారు. కార్మికుల హక్కులను కలరాచేందుకు నాలుగు లేబర్ కోడ్ అమల్లోకి తీసుకువచ్చారనితెలిపారు. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ప్రభాకర్,రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం రైతుల చేతుల్లో నుంచి కార్పొరేట్ శక్తుల్లో శక్తుల చేతుల్లోకి వెళ్తుంద న్నారు. గత రెండేళ్లలో ఏ పంటకు గిట్టుబాటు ధరలు లభించడం లేదన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. రైతులు ఆదాయం రెట్టింపు అవుతుందని చెప్పిన పాలకుల అందుకువిరుద్ధంగావ్యవహరిస్తున్నారనీ తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూప్రస్తుతం వ్యవసాయ రంగంలో ఉన్న సంక్షోభం వల్ల స్థూలజాతీయోత్పత్తిలో వ్యవసాయవాటాతగ్గిపోయిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయ రంగంలో ఒక్క పంటకి గిట్టుబాటు ధరలు లేవన్నారు. గుంటూరులో జరిగే ఏఐకేఎస్ జాతీయ సమావేశాలకు రైతు సంఘం నాయకులు అశోక్ దావాలే ,హనన్ మొల్ల,

విజూ కృష్ణ వస్తారనీ తెలిపారు. సమావేశంలో రిటైర్డ్ ప్రొఫెసర్ టి రత్నారావు, కిసాన్ ఫౌండేషన్ అధ్యక్షులు బండ్ల సూరయ్య చౌదరి, లాంగ్ ఫారం మాజీ అసోసియేట్ డైరెక్టర్ ఆర్ అంకయ్య, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణమూర్తి,వివిధ సంఘాల నాయకులు వి వి కే సురేష్, మహమ్మద్ చిష్టి , కుమార్, వల్లూరు భారతి, పాశం రామారావు, ఈమని అప్పారావు, కంచుమాటి అజయ్ కుమార్, ముత్తవరపు సురేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ సమావేశాలకు సంబంధించిన ఆహ్వాన కమిటీని ఏర్పాటు చేశారు.


## మంత్రి నారా లోకేష్ చొరవతో బాల్ కార్పొరేషన్ మరియు అనంత ఆనంద ట్రస్ట్ సహకారం తో ప్రభుత్వ పాఠశాలలలో కూచిపూడి నృత్యం నేర్చుకునుటకు ఏర్పాట్లు



**మంగళగిరి డిసెంబర్ 17 ( లక్ష్యం న్యూస్)**

రాష్ట్ర ఐటీ,విద్యా శాఖల మంత్రి వర్యులు, మంగళగిరి శాసన సభ్యులు నారా లోకేష్ గారి ఆదేశాలమేరకు బాల్ కార్పొరేషన్ మరియు అనంత ఆనంద ట్రస్ట్ సహకారం తో ఇకపై మంగళగిరి ప్రభుత్వ పాఠశాలలో కూచిపూడి నృత్యం నేర్పించనున్నారు,నియోజకవర్గంలో ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎక్కువగా ఉన్న కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి వారంలో ఒకరోజు కూచిపూడి నృత్యం నేర్పనున్నారు, విద్యార్థులు చదువుతో పాటు కళలలో కూడా రాణించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని, ఆ లక్ష్యానికి అనుగుణంగా బాల్ కార్పొరేషన్, అనంత ఆనంద ట్రస్ట్ లు పనిచేస్తాయని ట్రస్ట్ సభ్యులు తెలిపారు,ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మంత్రి లోకేష్ కు ధన్యవాదములు తెలిపారు.

## లూథరన్ ప్రార్థన మందిరం పెయింటింగ్‌కు రూ.25 వేల విరాళంఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో



**మంగళగిరి డిసెంబర్ 17 ( లక్ష్యం న్యూస్)**

ఐటీ, విద్యాశాఖల మంత్రి, స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ స్ఫూర్తితో మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలోని లూథరన్ ప్రార్థన మందిరం పెయింటింగ్ ఖర్చుల నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల హరిదాసు రూ.25,000 విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని ప్రార్థన మందిరం పెద్దలకు ఆయన చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా బత్తుల హరిదాసు మాట్లాడుతూ, ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో అన్ని మతాల ప్రార్థనా మందిరాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు. సామాజిక ఐక్యత, సర్వమత సమభావమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో చర్చి సంఘ పెద్దలు ఎమ్మెల శ్రీనివాస్ రావు, కర్రి భాస్కర్ రావు, కర్రి అబ్రహం, కర్రి పరిశుధ రావు, అడగొప్పుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో కానిస్టేబుళ్ల పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చాను.

కానిస్టేబుల్ పోస్టుల భర్తీని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. నా హామీని నెరవేర్చేందుకు కానిస్టేబుళ్ల ఎంపిక ప్రక్రియను ఒక యజ్ఞంలా చేపట్టి పూర్తి చేసిన గౌరవ హోం మంత్రి వంగలపూడి అనిత గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ పోస్టుల భర్తీని అడ్డుకునేందుకు వేసిన కుట్రపూరిత కేసులను అత్యంత చాకచక్యంగా పరిష్కరించడం వెనుక అధికార యంత్రాంగానికి హోం మంత్రి గారు పూర్తి సహాయ, సహకారాలు అందించారు. సీఎం గారు, డిప్యూటీ సీఎం గారి చేతుల మీదుగా కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన హోం మంత్రి గారికి, అధికార, పోలీసు యంత్రాంగానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను....నారా లోకేష్ విద్య, ఐటి శాఖల మంత్రి


## అనారోగ్యంతో మరణించిన వారికి పార్టీ నాయకులు తమవంతు ఆర్థిక సాయం



**కొల్లిపర డిసెంబర్ 17 (లక్ష్యం న్యూస్)**

కొల్లిపర గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి నాయకురాలు ఏమినేను samrajyammma అనారోగ్యం కారణాల వల్ల మృతి చెందారు. విషయం తెలుసుకున్న భీమవరపులంక కోటి రెడ్డి సామ్రాజ్యమ్మ కుటుంబానికి తమ వంతు సాయంగా 5000 రూపాయలు ఇవ్వటం జరిగింది. వీరి తరుపున నక్క సంసోను, EX MPTC, గోళ్ళ ప్రసాద్, కిరణ్, షేక్ రఫీ, వీ.బసవయ్య, కేసన పోతురాజు, ఎన్ ఆర్ ఐ వెంకట్ తదితరులు కలిసి సామ్రాజ్యమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసారు.

# పోలీసులకు పట్టుబడ్డ రేషన్ బియ్యం వాహనాలు



**తెనాలి,డిసెంబరు 17 (లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో)**

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం, కూటమి ప్రభుత్వంలో కూడా రేషన్ మాఫియా పాలవుతుంది, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అడ్డదారుల్లో పరిగెడుతున్న మాఫియాల పై ఉక్కు పాదం మోపుతూ, సిబ్బందికి తగు ఆదేశాలు ఇవ్వడంతో, తెనాలి డిఎస్పి బి.జనార్ధన్ రావు, సూచనల మేరకు, తెనాలి పోలీసులు కర్తవ్యం నిర్వహణకు మరింత పదును పెట్టి, కంటిమీద కునుకు లేకుండా పని చేస్తున్నారు.దీనితో తమ నిఘాను తీవ్రతరం చేశారు. ఈ క్రమంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని, నిఘా పన్ని, చాకచక్యంగా పట్టుకొని,తెనాలి తాలూకా స్టేషన్ కు తరలించారు. ఈ మాఫియాను నడుపుతున్న ప్రధాన కథానాయకుడు, నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి ప్రభుత్వంలో కూడా, అడ్డు అదుపు లేకుండా, నడిపించాడని, సర్వత్రా వినవస్తుంది. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కూడా, తన మార్కు చెక్కుచెదరకుండా, రేషన్ మాఫియా కు పాల్పడుతున్నారంటే, అంత ఆషామాషి వ్యవహారం కాదని ప్రజానీకం అంటున్నారు. దీని వెనుక ఎవరెవరి హస్తాలు ఉన్నాయో , నిగ్గు తేల్చాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అసలు ఈ రేషన్ మాఫియాని కట్టడి చేసే పరిస్థితి కూటమి ప్రభుత్వానికి ఉందా అనే అనుమానాలు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి. పట్టుబడ్డ రేషన్ బియ్యం పై తాలూకా సిఐ నయూబ్ రసూల్ ను వివరణ కోరగా, రేషన్ బియ్యం పట్టుబడ్డ మాట వాస్తవమేనని, చర్యలు తీసుకుంటున్నామని, అన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త ఆందోళన

**గుంటూరుడిసెంబర్ 17 (లక్ష్యం న్యూస్)**

గత వైసిపి ప్రభుత్వ కాలంలో అమలైన రాజ్యాంగ వ్యతిరేక నియంతృత్వ విధానాలు ప్రజాస్వామ్య వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీశాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు ఆరోపించారు. నిరసనలు, ర్యాలీలు చేయడానికి కూడా వీలు లేకుండా జీఓ నెంబర్1 తీసుకురావడం ప్రజాస్వామ్యంపై దాడి అని అన్నారు. ఆ జీఓను సిపిఐతో పాటు అప్పట్లో ఉన్న ప్రధాన ప్రతిపక్షాలైన టీడీపీ, జనసేన కూడా వ్యతిరేకించాయని గుర్తు చేశారు.గుంటూరు సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.వైసిపి హయాంలో 108, 107 జీఓల ద్వారా వైద్య కళాశాలల యాజమాన్య కోటా సీట్ల అమ్మకానికి అనుకూలంగా విధానాలు తీసుకువచ్చారని, ఆ సమయంలో టీడీపీ, జనసేన, పవన్ కళ్యాణ్ తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పారు. అయితే నేడు అధికారంలో ఉన్న కూటమి నేతలు ఎన్నికల ముందు చెప్పిన మాటలకు కట్టుబడి ఉంటారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్‌లు ఈ అంశాలపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు.మెడికల్ కాలేజీలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరించడం వల్ల బలహీన వర్గాలు, మైనార్టీలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు వైద్య విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వైద్యం, విద్య అత్యంత కీలక రంగాలని, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న మెడికల్ కాలేజీలను ప్రైవేట్ చేతులకు అప్పగించడం సిగ్గుచేటు చర్యగా అభివర్ణించారు. ప్రైవేట్ కాలేజీలకు అనుమతులు ఇవ్వడం వేరు, కానీ ప్రభుత్వ భూములు, మౌలిక వసతులతో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడం అన్యాయమని అన్నారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 18 వ తేదీ గురువారం, గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద, రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీల వద్ద వారం సిపిఐ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసినప్పుడే పాలన విజయవంతమవుతుందని, నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సహాయం వంటి "సూపర్ సిక్స్" హామీలను పక్కన పెట్టి "సూపర్ సక్సెస్" అని చెప్పుకోవడం ఆత్మసంతృప్తికి తగదని విమర్శించారు.ప్రత్యేక హోదా హామీలు ఏమయ్యాయని ప్రశ్నించిన ఆయన, జీఎస్టీ అంశంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని ఆకాశానికి ఎత్తే కార్యక్రమాలు రాష్ట్రానికి ఏమాత్రం ఉపయోగం చేయలేదన్నారు. యోగా కార్యక్రమాలకు విశాఖను వేదికగా ఎంచుకుని ప్రజాధనం ఖర్చు చేయడాన్ని తప్పుబట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వందలాది విదేశీ పర్యటనల వల్ల దేశానికి ఏమి ప్రయోజనం కలిగిందని ప్రశ్నించారు.దేశం, రాష్ట్రం అప్పుల కుప్పలుగా మారుతున్నాయని, ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, జీఓ నెంబర్590ను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ మాట్లాడారు.కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉండగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ప్రధాని నరేంద్ర మోడీ అబద్ధాల రాజకీయాలను అనుసరిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా మరిచిపోయి రాష్ట్ర ప్రజలను మాయమాటలతో మభ్యపెడుతున్నారని ఆయన విమర్శించారు.ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నెలకు రూ.3000 ఉపాధి భృతి ఇస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం, ఆ హామీ అమలులో ఎందుకు వెనుకంజ వేస్తోందని ప్రశ్నించారు. అలాగే రైతులకు గిట్టుబాటు ధర, పంట రుణాలు, కౌలు రైతులకు కౌలు కార్డులు, క్రాప్ లోన్ ఇస్తామని చేసిన వాగ్దానాల పరిస్థితి ఏమైందని నిలదీశారు.రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడుపై విశ్వాసం పెట్టి అధికారంలోకి తీసుకువచ్చారని, కానీ ఆ నమ్మకాన్ని విస్మరించి నరేంద్ర మోడీ ఆడమన్నట్టు బొమ్మలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని నమ్మి ప్రజలు ఓటు వేశారని, కానీ నేడు నిరుద్యోగులు, మహిళలు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజలను మాటలతో మోసం చేస్తున్నారని మండిపడ్డారు.వామపక్ష పార్టీల ఎంపీలు పోరాటాల ఫలితంగా యూపీఏ ప్రభుత్వ హయాంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. అలాంటి కీలక పథకానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం పేరు మార్చడాన్ని సిపిఐ పూర్తిగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. మోడీ పేర్లు మార్చుకుంటూ పోతున్నా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, జగన్‌మోహన్ రెడ్డి నోరు ఎత్తకపోవడం బీజేపీకి లొంగిపోయిన తీరుగా ఉందని విమర్శించారు.ఆర్‌ఎస్‌ఎస్ దేశవ్యాప్తంగా మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టే విధంగా ప్రచారాలు నిర్వహిస్తోందని ఆరోపించారు. భారతదేశం అన్న తర్వాత అన్ని కులాలు, అన్ని మతాలను గౌరవించాల్సిందే కానీ బీజేపీ ప్రభుత్వం కుల, మతాల పేరుతో విభజిస్తూ మూడోసారి అధికారంలోకి వచ్చిందని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. సిపిఐ చేపడుతున్న ఉద్యమాలు, పోరాటాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.సిపిఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్‌పబ్లిక్ పార్ట్నర్‌షిప్ (పీపీపీ) విధానంలో మెడికల్ కాలేజీలను తీసుకురావడం గత ప్రభుత్వానికీ, ప్రస్తుత ప్రభుత్వానికీ చెందిన దుర్మార్గపు నిర్ణయమని సిపిఐ జిల్లా కార్యదర్శి కోటా మాల్యాద్రి విమర్శించారు. ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన వైద్య విద్యను ప్రైవేట్ చేతులకు అప్పగించడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని అన్నారు.ఈ విధానానికి వ్యతిరేకంగా గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పీపీపీ మెడికల్ కాలేజీల వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య విద్య దూరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు, నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.




## ఉదయం ఏడు లోపు రోడ్ల ఊడ్చివేత పూర్తవ్వాలి

**గుంటూరు డిసెంబర్ 17 (లక్ష్యం న్యూస్ )**

నగరంలో ఉదయం 7 గంటలలోపే మెయిన్ రోడ్ల స్వీపింగ్ పూర్తి కావాలని, 7 తర్వాత ఇంటింటి చెత్త సేకరణ జరగాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. బుధవారం సంగడి గుంట, కాకాని రోడ్, వాసవి నగర్, సాయి నగర్, బస్టాండ్, నందివెలుగు రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఉదయం 7 గంటల తర్వాత ట్రాఫిక్ పెరుగుతుందని, కనుక ఆ సమయంలోపే మెయిన్ రోడ్ల శుభ్రం పూర్తి అయ్యేలా కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు భాధ్యత తీసుకోవాలన్నారు. ప్రజారోగ్య కార్మికులు ఇంటింటి చెత్త సేకరణకు వెళ్లినప్పుడు తప్పనిసరిగా తడిపొడిగా వేరుగా ఇవ్వాలని గృహస్తులకు తెలియచేయాలన్నారు. సంగడి గుంట లాంచేస్టర్ రోడ్ పై బిర్యానీలు వండుతూ రోడ్ల పై గోతులకు కారణం అవుతున్న వాటిని తొలగించాలని, పునరావృతం చేస్తే భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఒమేగా హాస్పిటల్ వెనుక రోడ్ లో పిజిఆర్ఎస్ లో అందిన ఫిర్యాదు మేరకు పరిశీలించి, ఆయా నిర్మాణాలకు ఆస్తి పన్ను విధించాలని, ప్లాన్ లేకుంటే తగు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. వాసవి నగర్, సాయి నగర్, నందివెలుగు రోడ్ ల్లో ప్రజల నుండి వివిధ వేదికల ద్వారా అందిన ఫిర్యాదుల మేరకు పరిశీలించి, ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, డ్రైన్ల, కచ్చా రోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నంది వెలుగు రోడ్ లో రైల్వే ట్రాక్ నుండి జాతీయ రహదారి వెంబడి డ్రైన్, రోడ్ ఆక్రమణలను తొలగించాలన్నారు. శాంతి నగర్ వైపు పీకలవాగు పై కల్వర్ట్ నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని డిఈఈ వెంకటరమణను ఆదేశించారు. బస్టాండ్ దగ్గరలోని ఎన్టీఆర్ విగ్రహం వెనుక ఖాళీ స్థలంలో బిటి రోడ్ నిర్మాణం చేపట్టాలని, నగరంలో జంక్షన్లలో ఉన్న ప్రతి ఫౌంటేను వర్కింగ్ లో, కమ్యూనిటి, పబ్లిక్ టాయ్ లెట్స్ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటన డిఈఈలు కళ్యాణరావు, హనీఫ్, వెంకటరమణ, ఆర్ఓ సాదిక్ బాష, ఎస్ఎస్ సాంబయ్య, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.





## పెన్షనర్స్ డే వేడుకలు...

**మంగళగిరి డిసెంబర్ 17 (లక్ష్యం న్యూస్)**

మంగళగిరి ఏపీఎస్పీ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయం ఆవరణలో బుధవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు అసోసియేషన్ అధ్యక్షులు తాటి కృష్ణారావు నాయుడు అధ్యక్షత వహించారు. సభలో 70 సంవత్సరాలు ఉన్న ఆరుగురు, 80 సంవత్సరాల వయసున్న ఇద్దరు పెన్షనర్లను సన్మానించారు. అదేవిధంగా అసోసియేషన్ కార్యాలయం ఆధునీకరణకు లక్ష 11 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన అసోసియేషన్ ప్రతినిధి శ్రీమతి ఎస్ రంగమ్మ ను కూడా అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. పెన్షనర్స్ డే విశిష్టతను, పెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పలువురు అసోసియేషన్ నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం పకీరయ్య, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ తాతా కోటయ్య, తోట సాంబశివరావు, అసోసియేషన్ నాయకులు పీ పావనరావు, వీకే గోవర్ధనరావు, ఎమ్మెస్ కే శ్రీధర్, గుడిపాటి చిన్న తిరుపతి నాయుడు, ఎన్ తుకారం, ఎస్ ఎస్ శంకరరెడ్డి, నాంచారయ్య, యు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులను విస్మరిస్తున్న కూటమి ప్రభుత్వం.

## -యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ విమర్శ.



**బద్వేలు డిసెంబర్,17 లక్ష్యం న్యూస్:**
ఉద్యోగ ఉపాధ్యాయుల అండదండలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఉద్యోగులను పూర్తిగా విస్మరిస్తున్నదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ ఆరోపించారు.బుధవారం బద్వేలులోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన బద్వేలు గోపవరం మండలాల కౌన్సిల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాక మునుపు కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలు ఇచ్చారని, ఆ హామీలు నిజమని నమ్మి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరిస్తే, ఉద్యోగుల సహకారంతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని, ఉద్యోగులకు చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలను ఆరు మాసాలలోగా చెల్లిస్తామని హామీ ఇచ్చిన కూటమి పెద్దలు, అధికారం చేపట్టి ఏడాదిన్నర కాలం ముగిసినా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పిఆర్సీని 2023 జూలై మాసం నుండి అమలు చేయాల్సినప్పటికీ, గడువు పూర్తయి రెండున్నరేళ్లు దాటినా పిఆర్సీ ఊసే లేదన్నారు. గత ప్రభుత్వం నియమించిన పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ రాజీనామా చేసినప్పటికీ, నూతన చైర్మన్ ను నియమించే దిశగా ఆలోచనే చేయడం లేదన్నారు.ధరల పెరుగుదలకు అనుగుణంగా అమలు చేయాల్సిన డీఏ లను సైతం సకాలంలో ఇవ్వడం లేదన్నారు నాలుగు డిఏలు పెండింగ్లో ఉండగా ఒక్క డిఏతో సరిపెట్టారన్నారు. ఏడాదిన్నర కాలంలో కేవలం 8500 కోట్ల రూపాయల బకాయిలను మాత్రమే ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించారని పేర్కొన్నారు. ఇంకా 25 వేల కోట్ల పైబడి బకాయిలు ఉద్యోగులకు చెల్లించాల్సి ఉందన్నారు. ఉద్యోగులు బకాయిలు అడిగినా, పిఆర్సీ అడిగినా ఖజానా ఖాళీగా ఉందంటూ చెప్పడం సరి కాదన్నారు. ఖజానా ఖాళీగా ఉంటే సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తున్నారో ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో నిరంతరం శ్రమిస్తున్న ఉద్యోగుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం తగదన్నారు. మూడేళ్లుగా సరెండర్ లీవ్ బకాయిలు చెల్లింపులకు నోచుకోవడం లేదన్నారు. తక్షణం 12వ పిఆర్సీని ప్రకటించి, పిఆర్సీ అమలు అయ్యే వరకు 30శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని రకాల ఆర్థిక బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే ధ్యేయంగా ఆర్భాటపు ప్రకటనలు చేసిన కూటమి ప్రభుత్వం సంస్కరణల పేరుతో ప్రభుత్వ బడుల్లోని బడుగులకు విద్యను అందకుండా చేస్తున్నదని ఆరోపించారు. సాల్ట్ పథకం ఒప్పందంలో భాగంగా విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి ప్రభుత్వం క్రమేపి తప్పుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నదని విమర్శించారు.సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులు సైతం టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాలనే సుప్రీం కోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలన్నారు. ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ జూన్ మాసంలో చేపట్టిన బదిలీలలో బదిలీ పొంది, రిలీవర్ లేని కారణంగా అనేకమందిఉపాధ్యాయులు పాత స్థానాల్లోనే కొనసాగుతున్నారన్నారు. వారి స్థానంలో అక్కడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించి, ఉపాధ్యాయులను రిలీవ్ చేస్తామనిప్రకటించినప్పటికీ కొద్దిమంది నియామకాలకు మాత్రమే చర్యలు చేపట్టారన్నారు. తక్షణమే వారిని రిలీవ్ చేసి బదిలీ పొందిన స్థానాలకు పంపాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. లేనిపక్షంలో పోరుబాట పట్టక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.శివప్రసాద్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని యుటిఎఫ్ బద్వేలు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్ గోపవరం మండల అధ్యక్షులు పి.తిరుపాల్ రెడ్డి, ట్రెజరర్ ఎం.రామచంద్రయ్య సీనియర్ నాయకులు వీరదాసరి క్రిస్టఫర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.కంచిరెడ్డి ఎస్.మస్తాన్ వలి ఎ.లాజరస్ సుబ్బరాజా ఓబన్న ఎన్.పవన్ కుమార్, సాగర్, వెంకట రమణ, కె.థామస్ ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ బైక్ యాత్ర



**గుంటూరు డిసెంబర్ 17 (లక్ష్యం న్యూస్)**
ప్రజా ఉద్యమాల ప్రస్థానంతో సిపిఐ శత వసంతాలు పూర్తి చేసుకున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ అన్నారు కార్మికులు శ్రామికులు కర్షకులు తాడిత పీడిత వర్గాల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపై రాజీలేని పోరాటాలతో ఈ నూరేళ్లు సిపిఐ కొనసాగించిందని ఆయన గుర్తు చేశారు.భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు సిద్ధంగా ఉంటుందని ఆయన వివరించారుభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శత వసంతాలు జరుపుకుంటూ పార్టీ చరిత్ర తెలియజేస్తూ పాత గుంటూరు అంకమ్మ తల్లి గుడి దగ్గర నుంచి ఫండ్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింజన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, గుంటూరు జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి,జిల్లా సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు, నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, నగర కమిటీ సభ్యులు జంగాల చైతన్య, నూతలపాటి వెంకటేశ్వరరావు, మొహమ్మద్ జైద్, ఎనిమిదో డివిజన్ కార్యదర్శి కట్టా శ్రీనివాసరావు,నాలుగో డివిజన్ కార్యదర్శి రాయల వెంకటేశ్వరరావు,ూఅటఎ పాత గుంటూరు శాఖ కార్యదర్శి మత్తే అరుణ్, వలి, ఫణి, రాజు, తదితరులు పాల్గొన్నారు....

# గుంటూరు పశ్చిమంలో అభివృద్ధి పనులకు వేగం





**గుంటూరు డిసెంబర్ 17(లక్ష్యం న్యూస్)**
అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పయనిస్తున్నట్లుపశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రకటించారు.బుధవారంఆమె డివిజన్ల క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా 24వ, 39వ, 28వ డివిజన్లలో కీలక ప్రజాప్రయోజన అభివృద్ధి పనుల కోసం స్థల పరిశీలన చేపట్టారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తాగునీరు, ఆరోగ్య సేవలకు సంబంధించి దీర్ఘకాలిక పరిష్కారాలు తీసుకురావడమే లక్ష్యంగా ఈ పర్యటన జరిగింది.24వ డివిజన్లో ౡా బంగ్లా ఎదురుగా కొత్త ELSR (ఎలివేటెడ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్) ట్యాంక్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం ఏటి అగ్రహారం ట్యాంక్ దయనీయ స్థితిలో ఉండి పైకప్పు పూర్తిగా దెబ్బతినడంతో పాటు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న నేపథ్యంలో, నీటి కొరత లేకుండా ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా అందించేందుకు ఈ ట్యాంక్ను కొత్త ప్రాంతానికి షిఫ్ట్ చేయాలని నిర్ణయించారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసి ఒక సంవత్సరం లోపు ట్యాంక్ నిర్మాణం పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందించారు.39వ డివిజన్ ఉద్యోగనగర్ ఆర్చి సమీపంలో కొత్త ELSR ట్యాంక్ నిర్మాణానికి ప్రతిపాదిత స్థలాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, నాయకుల అభిప్రాయాలను గౌరవిస్తూ, అందరికీ సౌకర్యవంతంగా ఉండే ప్రాంతాన్ని ఎంపిక చేయాలని అధికారులతో చర్చించారు. ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా, భవిష్యత్తు అవసరాలను కూడా పరిగణలోకి తీసుకొని ఈ ట్యాంక్ నిర్మాణాన్ని చేపట్టాలని స్పష్టం చేశారు.28వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీలో కొత్తగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడారు.ప్రస్తుతం ఉన్న UPHC లో-లైయింగ్ ఏరియాలో ఉండటం, దుర్భర స్థితిలో ఉండటం, వర్షాకాలంలో చిన్నపాటి నీటికి కూడా మునిగిపోయే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. రోజుకు సుమారు 60 నుంచి 70 మంది రోగులు వచ్చే ఈ కేంద్రం ఒకటి రెండు మూడు డివిజన్లకు సేవలందించడంతో రద్దీ కూడా ఎక్కువగా ఉంటోందని, ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని గౌరవ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో, అలాగే సీఎస్ గారిని కోరడంతో, ప్రతి నియోజకవర్గానికి ఒక కొత్త UPHC మంజూరు చేయగా, గుంటూరు పశ్చిమకు కూడా ఒక UPHC సాంక్షన్ అయ్యిందని ఎమ్మెల్యే గారు తెలిపారు. హౌసింగ్ బోర్డు కాలనీలో కొత్తగా ఈ UPHCను షిఫ్ట్ చేసి, రానున్న రెండు రోజుల్లో శంకుస్థాపన నిర్వహించి, ఒక సంవత్సరం లోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు.ఈ మూడు కీలక అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సమగ్రంగా పర్యవేక్షించి, స్థానిక ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, ఎవరికీ ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. తాగునీరు, ఆరోగ్య సదుపాయాల పరంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు శాశ్వత ఊరట కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు అమలు చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ యాదవ్, సింగంశెట్టి వీరయ్య,తుమ్మల నాగేశ్వరరావు, మదమంచి శ్రీనివాస్, సుధారాణి, బుడే తదితరులు పాల్గొన్నారు.

# వసతుల కొరత సహించం



**గుంటూరుడిసెంబర్ 17 (లక్ష్యం న్యూస్)**
నగరపాలక సంస్థ పరిధిలోని అన్నక్యాంటీన్లలో పైప్ లైన్ లీకులు, లైట్ల మరమత్తులు, నీటి సరఫరా, ఫ్లోర్ మరమత్తులు వంటి మౌలిక వసతుల కల్పనకు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం బస్టాండ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతన్నారు. జిఎంసి నోడల్ అధికారులు తమ పరిశీలనలో గుర్తించిన సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆహార సరఫరా అనంతరం ప్రాంగణం శుభ్రం చేయాలని అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజు ప్రభుత్వ నిర్దేశిత సమయంలో ఆహారం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.


# జాతీయ స్థాయిలో CLAT -2026 ఎన్టీఆర్ విద్యా సంస్థ ప్రభంజనం



**మంగళగిరి డిసెంబర్ 17 (లక్ష్యం న్యూస్)**
జాతీయ స్థాయిలో ఇటీవల నిర్వహించిన కామన్ లా అడ్మిషన్ టెస్టు బి2026 ప్రవేశ పరీక్షలో 13 మంది విద్యార్థినులు జాతీయ స్థాయిలో యన్ టి ఆర్ జూనియర్ కళాశాల నుండి ఆల్ ఇండియా ర్యాంకులు 103,129 ,164,179,185 మరియు 264 ర్యాంకు సాధించి విజయ దుందుభి మోగించారు . తెలంగాణ స్టేట్ లో 4,4,6,8,9 ,12 అలాగే ఆంధ్రప్రదేశ్ స్టేట్ లో కాటగిరివారిగా స్టేట్ 1ర్యాంక్ సాధించిన వారిని ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి విద్యార్థినులకు అభినందనలు తెలియజేశారు .

# సమగ్రాభివృద్ధిలో పల్నాడు జిల్లా ముందడుగు

- అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్గా చిరుమామిళ్ల మధు బాబు ప్రమాణ స్వీకారం
- విశిష్ట అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట (పల్నాడు జిల్లా బ్యూరో) డిసెంబర్ 17, లక్ష్యం న్యూస్ :**
పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (PUDA) చైర్మన్గా చిరుమామిళ్ల మధు బాబు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం నరసరావుపేటలోని అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం వద్ద జరిగింది. విశిష్ట అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని చిరుమామిళ్ల మధు బాబును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పల్నాడు జిల్లా పట్టణాల సమగ్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు, నగర ప్రణాళికల అమలుకు ఆయన నిరంతరం కృషి చేస్తారని నమ్మకం ఉందని, మన నరసరావుపేట నియోజకవర్గం సహా మొత్తం జిల్లా పట్టణాలు మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపావరు. అలాగే మధు బాబు జిల్లా అభివృద్ధికి, పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు. చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన చిరుమామిళ్ల మధు బాబు మాట్లాడుతూ జిల్లా పట్టణాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు.

# క్రిస్టమస్ న్యూ ఇయర్ సందర్భంగా వృద్ధులకు ఉచితంగా దుస్తులు దుప్పట్ల పంపిణీ




**పోరుమామిళ్ల డిసెంబర్, 17 లక్ష్యం న్యూస్:**
పోరుమామిళ్ల లోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకొని ఉచితంగా దుస్తులు చలి దుప్పట్లను పంపిణీ చేశారు వాటిని సంస్థ ప్రతినిది ఎల్.ప్రసాద్ రెడ్డి జి.శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో చెన్నారెడ్డి పల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ కొండా రమణమ్మ గారి చేతుల మీదుగా చుట్టుపక్కల గ్రామాలైన ఉప్పలూరు, గంగనపల్లె, చెన్నారెడ్డి పల్లె నుండి వచ్చిన 100 మంది వృద్ధులకు ఉచితంగా దుస్తులు చలి దుప్పట్లను అందజేశారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద వృద్ధులకు ఇలాంటి సహాయ సహకారాలు అందించడం చాలా గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయ సహకారాలు మా పంచాయతీ పరిధిలోని గ్రామాలలో అందజేయాలని కోరుచున్నాము అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వృద్ధులు,గ్రామ సర్పంచి సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# శంకర్ ఫౌండేషన్ వార్తాలేఖ “విజనరీ ఇన్సైట్స్“ కు జాతీయ అవార్డు



**విశాఖపట్నం, డిసెంబర్ 17 (లక్ష్యం న్యూస్)**
డెహ్రాడూన్ లో జరిగిన పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ అఫ్ ఇండియా జాతీయ అవార్డుల ప్రదానోత్సవం లో శంకర్ ఫౌండేషన్ వారి మాస పత్రిక “విజనరీ ఇన్సైట్స్“ ద్వితీయ బహుమతిని సాధించింది సాధించింది. విజనరీ ఇన్సైట్స్ ఎడిటర్ కె.బంగారాజు, డిప్యూటీ జనరల్ మేనేజర్ (పి.ఆర్) కు , సంపాదక బృందానికి శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఎ.కృష్ణ కుమార్, జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్ అభినందించారు. ఈ రోజు కె.బంగార్రాజు బహుమతి షీల్డ్ ను వారికి చూపించి సంస్థకు అంకితము చేసి మానవ వనరుల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్ కే ల్ రావు కు అందచేశారు.జాతీయ స్థాయిలో ఈ గుర్తింపుతో శంకర్ ఫౌండేషన్ సత్కరించబడటం ఇది వరుసగా రెండవ సంవత్సరం. ఈ ప్రశంస శంకర్ ఫౌండేషన్ నేత్ర వైద్య రంగంలో కమ్యూనికేషన్ మరియు ప్రజా అవగాహనలో రాణించడానికి అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ విజయం శంకర్ ఫౌండేషన్ ను కంటి సంరక్షణ నిర్వహణలో జాతీయంగా గుర్తింపు పొందిన ధ్రువ తారగా నిలిచింది.

ప్రజా చైతన్యమే... ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
గురువారం 18-12-2025

## మాదక ద్రవ్యాల వినియోగం - మానవ మనుగడకు హానికరం : పల్నాడు జిల్లా ఎస్.పి.






**పల్నాడు జిల్లా బ్యూరో, నరసరావుపేట, డిసెంబర్, 17, లక్ష్యం న్యూస్ :**
నరసరావుపేట లోని SS & N కాలేజీ ఆడిటోరియం నందు మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళలకు శక్తి యాప్ వలన లాభాలు, రోడ్డు భద్రతా నియమాలు(ట్రాఫిక్ రూల్స్) మొదలగు వాటిపై విద్యార్థులకు పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల వినియోగం - మానవ మనుగడకు హానికరం. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి మనమందరం నడుం బిగిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన పెంపొందించడమే ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేసి వారి సేవలను వినియోగించుకొనున్నట్లు తెలిపారు. కళాశాలలో విద్యార్థుల ప్రవర్తన, నడవడిక, చదువు తదితర అంశాలపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో యువత చాలా తేలికగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, వీరిలో 15 నుంచి 30 సంవత్సరాల వయస్సు వారు ఎక్కువగా ఉంటున్నారని, వారు గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు అలవాటు పడి మానసిక నియంత్రణ కోల్పోయి తమ వ్యసనాలను తీర్చుకోవడానికి నేర ప్రవృత్తి వైపు మళ్ళి నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని, కావున తల్లిదండ్రులు - ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 370 ఈగల్ క్లబ్స్ ను ఏర్పాటు చేసినట్లు, కావున తమ తమ పరిసరాలలో గంజాయి, మాదక ద్రవ్యాలను ఎవరైనా వినియోగించిన లేదా విక్రయించిన సదరు సమాచారాన్ని దగ్గరలోని పోలీస్ వారికి గాని, 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని తెలిపారు.

### మహిళకు మరియు విద్యార్థినులకు శక్తి యాప్ ఉపయోగాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బాలికల, మహిళల భద్రత కొరకు శక్తి యాప్ ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ యాప్ మహిళలు భద్రత కొరకు ప్రత్యేకంగా రూపొందించినట్లు, అత్యవసర సమయంలో మహిళలు శక్తి SOS యాప్ వినియోగం గురించి తెలియజేశారు.

### SOS యాప్ యొక్క ఉపయోగాలు :

బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ గురించి SOS యాప్ నందు తెలియపర్చవచ్చని తెలిపారు.శక్తి యాప్ ఉపయోగాల గురించి బాలికలకు, విద్యార్థినులకు అవగాహన కల్పించడం కొరకు శక్తి బృందాలు స్కూలు, కాలేజీలలో కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.

### రోడ్డు భద్రత(ట్రాఫిక్ రూల్స్) నియమాలు :

డ్రంక్ అండ్ డ్రైవ్, హై స్పీడ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, బ్లాక్ స్పాట్స్ గుర్తింపు కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా పోలీసులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత సమాజంలో వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు. మైనర్లు వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నట్లు, కావున వారికి ఎట్టి పరిస్థితులలో వాహనాలు ఇచ్చి ప్రోత్సహించరాదని తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రమాదాలు జరిగి చనిపోతున్న వారిలో ఎక్కువ మంది హెల్మెట్ వాడక పోవడమే కారణమని తెలిపారు. కావున ద్విచక్ర వాహనాల మీద ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితులలో డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు నరసరావుపేట సబ్ డివిజన్ ఇంచార్జ్ డిఎస్పి M.హనుమంతరావు, మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి. M.వెంకటరమణ, నరసరావుపేట 1వ పట్టణ సీఐ ఫిరోజ్, నరసరావుపేట 2వ పట్టణ సీఐ ప్రభాకర్, నరసరావుపేట రూరల్ సీఐ MV. సుబ్బారావు, నరసరావుపేట ట్రాఫిక్ సిఐ లోకనాథం, కళాశాల కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, NCC మేజర్ B.S.రామ కృష్ణంరాజు మరియు పోలీసు సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యాన సాగులో వై ఎస్ ఆర్ కడప జిల్లా ను అగ్రస్థానంలో నిలిపేలా చర్యలుజిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప బ్యూరో డిసెంబర్17:లక్ష్యం న్యూస్:**
వ్యవసాయ,ఉద్యాన పంటల సాగులో వైయస్సార్ కడప జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానం లో నిలిచేలా సాగుబడి విస్తీర్ణం పెరుగుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వివరించారు.అమరావతి లో రెండు రోజుల పాటు జరుగుతున్న 5వ జిల్లా కలెక్టర్ల సమావేశం లో భాగంగా మొదటి రోజు బుధవారం జరిగిన సమావేశంలో వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరై జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన శాఖల అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో జిల్లా లోని రైతులు ఉద్యాన వాణిజ్య పంటల పైన ఎక్కువ మొగ్గు చూపుతూ ఉత్పత్తి కూడా గణనీయంగా పెంచుతున్నారన్నారు.వాణిజ్య పంటలైన అరటి చీనీ నిమ్మ దానిమ్మ పండ్ల తోటలతో పాటు ఉల్లి పసుపు పూల తోటలను విస్తారంగా సాగు చేస్తున్నారన్నారు. జిల్లాలో పండించిన చామంతి పువ్వులను అధికంగా బెంగుళూరు తదితర ప్రాంతాలకు ఎగుమతి చేయడం వల్ల ఆశించిన మేర ఆదాయాన్ని జిల్లా రైతులుపొందుతున్నారన్నారు.వాణిజ్య పంటల విషయం లో ఇక్కడ రైతులు మార్కెటింగ్ పైన కొంత ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందనిఏ సీజన్ లో ఏయే పంటలకు ఎలాంటి డిమాండ్ ఉంటుందన్న విషయాన్ని దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.అందుకోసం స్థానిక జాతీయ అంతర్జాతీయ ట్రేడింగ్ పైన రైతులకు అవగాహన పెంపొందించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు.భవిష్యత్తు లో వైయస్సార్ కడప జిల్లా ఉద్యాన పంటలకు ప్రసిద్ధిగాంచేలాఉద్యాన హబ్ గా జిల్లాను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి కి వివరించారు.

## కడపలో మెగా జాబ్ మేళా

### యువతకు ఉపాధి అవకాశాల దిశగా మరో ముందడుగు- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే మాధవి రెడ్డి




**కడప బ్యూరో డిసెంబర్, 17 లక్ష్యం న్యూస్:**
కడప నియోజకవర్గ మరియు జిల్లాయువతీ-యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిపుణ హ్యూమన్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా మెప్మా నిపుణ ఆధ్వర్యంలో డిసెంబర్ 20వ తేదీన కడప నగరంలోని గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు బుధవారం ప్రభుత్వ విప్ & కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవిరెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాబ్ మేళాకి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ జాబ్ మేళాలో 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా బీటెక్ ఎంటెక్, అన్ని గ్రాడ్యుయేట్లు పీజీలు, ఫార్మా, నర్సింగ్ చదివిన యువతీ యువకులు పాల్గొనవచ్చని ఆమె పేర్కొన్నారు.జస్ట్‌డయల్‌రిలయన్స్ టాటా అపోలో యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్ తదితర ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు అందించనున్నట్లు తెలిపారు.ఇప్పటికే కడప నుంచి సుమారు 2,500 మంది యువత రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఇంకా ఎక్కువ సంఖ్యలో ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాధవి రెడ్డి యువతకు పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా వరుసగా జాబ్ మేళాలునిర్వహిస్తున్నామని అదే క్రమంలో ఈ మెగా జాబ్ మేళా కూడా కీలకంగా నిలవనుందని ఆమె తెలిపారు.ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న ప్రతి యువతీ-యువకుడు డిసెంబర్ 20న గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్లో జరిగే ఈ మెగా జాబ్ మేళాలో తప్పని సరిగా పాల్గొని మంచి భవిష్యత్తు దిశగా అడుగు వేయాలని ఆమె కోరారు

## మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయడం దుర్మార్గం




**కడప డిసెంబర్,17 లక్ష్యం న్యూస్:**
కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి తల లేని మండెం లాగా తయారు చేస్తు పేరు మార్చడం అత్యంత దుర్మార్గం అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి అన్వేష్ అన్నారు.బుధవారం సాయంత్రం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కడప అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎందుకు రద్దు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటకి సగటున 50 రోజులకు మించి ఉపాధి పనులు కల్పించలేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి గ్రామీణ ప్రాంతాలలో వలసలు నివారించలేక పోతున్నారు. గ్రామాలలో వలసలు నివారించాలంటే ఉపాధి హామీ పనులు 200 రోజులు కల్పించాలని నేటి ధరలుకు అనుగుణంగా 600 రూపాయలు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రలో ఎన్డీఏ ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న అజీవిక్ మిషన్ (గ్రామీణ) వీబీ -గ్రామ 2025 బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టడం మహాత్మ గాంధీ పేరును తొలగించటం చాలా దుర్మార్గమన్నారు గాడ్సే వారసులమని నిరూపించుకున్నారు పథకంలో కేంద్రం ప్రభుత్వం వాటా 60% రాష్ట్ర ప్రభుత్వ వాటా 40 శాతం చేయడం చాలా అన్యాయం అన్నారు మామూలు స్కిమ్ లాగా దీన్ని తయారు చేస్తున్నారన్నారు ఇప్పటివరకు కేంద్రం ప్రభుత్వం వాటా 90% రాష్ట్ర ప్రభుత్వ వాటా పది శాతం మాత్రమే ఉన్నది గ్రామీణ ప్రాంతాలలో వలసలు నివారించడానికి కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఈ కొత్త పథకం ద్వారా తెలుస్తుందన్నారు.ఈ కొత్త బిల్లులో 125 రోజులు పని పెంచుతున్నట్లు చెప్పి 60 రోజులు పని నిషేధం విధించారని వ్యవసాయ సీజన్ లో రైతులకు కూలీల కొరత లేకుండా అని రైతుల ముసుగు తగిలించారని విమర్శించారు.పనులను నాలుగు రకాలుగా విభజించి కోట్ల రూపాయల పనులకు యంత్రాలు కాంట్రాక్టర్లు కోసమే తీసుకొస్తున్నారన్నారు.ఉపాధి హామీ నిధులతో ఎస్సీ ఎస్టీ వెనుకబడిన తరగతులకు ప్రభుత్వం ఇస్తున్న భూముల అభివృద్ధి కాలనీలా అభివృద్ధి పక్కా గృహాల బేస్ మట్టలకు ప్రత్యేకంగా ఉపాధి హామీలో నిధులు మంజూరు చేస్తూ పనులు చేపట్టడం ఇప్పటివరకు జరిగిందన్నారు భవిష్యత్తులో ఇలాంటి వాటికి నిధులు లేకుండా చేస్తున్నారని అన్నారు.పాత పద్ధతిలోనే మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉండాలని డిమాండ్ చేశారు ఉద్దేశపూర్వకంగానే పేదలకు ఉపాధి హామీ పథకాన్ని దూరం చేయాలని కుట్రలో భాగంగా అన్నారు ఈ కొత్త బిల్లులకు వ్యతిరేకంగా కడపలో రేపు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కే నర్సయ్య దాసరి వెంకటేష్ సహాయ కార్యదర్శి గురువయ్య జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్ వీరభద్రుడు అయ్యవారు అబ్రహం డేవిడ్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రఘు బండి.జకరయ్య నరసింహులు ప్రజానాట్యమండలి నాయకులు రమణ యువజన సంఘం నాయకులు విజయ్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

### బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో

## ముందుండి పోరాటాలను నడిపించిన ముస్లింలు.

చరిత్ర ఎప్పటికైనా బయటపడుతుంది.

అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ షేక్ మదీనా పుస్తకాన్ని ఆవిష్కరించిన మూలా మల్లికార్జున్ రెడ్డి, రవి శంకర్ రెడ్డి లు.



**కడప బ్యూరో డిసెంబర్, 17 లక్ష్యం న్యూస్:**
ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహ్మద్ రచించిన అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ షేక్ మదీనా" పుస్తకాన్ని ఆప్ కి ఆవాజ్ ఆధ్వర్యంలో బుధవారం హజ్రత్ అయిషా ఇంగ్లీష్ మీడియం స్కూల్ & జూనియర్ కాలేజీలో ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మక్బూల్ బాషా అధ్యక్షతన ఆవిష్కరణ జరిగింది.ఈ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా వైస్సార్ కడప జిల్లా రచయితల సంఘం. అధ్యక్షులు మూల మల్లికార్జున రెడ్డి,ప్రముఖ కథా రచయిత పాలగిరి విశ్వప్రసాద్, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ రవి శంకర్ రెడ్డి, ఆప్ కి అవాజ్ రాష్ట్ర గౌరవ సలహాదారులు సుల్తాన్ మైనుద్దీన్ (జిలాన్ భాష) లచే ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా మూల మల్లికార్జున రెడ్డి, రవిశంకర్ రెడ్డి పాలగిరి విశ్వ ప్రసాద్ లు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోవున్న శక్తులు చరిత్రను వక్రీకరించి, మతతత్వ వ్యాప్తికి ఉపయోగించుకుంటున్న పరిస్థితుల్లో వాస్తవ చరిత్ర ప్రజలకు కావాలి. ముఖ్యంగా చరిత్రపుటల్లో సరైన స్థానం లేని అనేకమంది చీకటి వీరుల జీవితాలు నేడు వెలుగులోకి తీసుకరావాలి. అందుకు సయ్యద్ నశీర్ అహమ్మద్ ఏడు పదుల వయసులో కృషి చేస్తుండడం అభినందనీయం. ఫుజులుల్లా ఖాన్- షేక్ మదీనాల గురించిన ఈ పుస్తకాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవాలి అని వారన్నారు. 1922-24 మధ్య మన్యం ప్రాంతంలో సామ్రాజ్యవాద వ్యతిరేక స్వాతంత్రోద్యమం మహోజ్వలంగా సాగింది. ఆ సమయంలో బ్రిటిష్ ప్రభుత్వంలో డిప్యూటీ తహసీల్దార్, డిప్యూటీ కలెక్టరు, డివిజనల్ అధికారిగా బాధ్యతలు నిర్వహించిన ఫజులుల్లా ఖాన్ అల్లూరికి అనేక రూపాల్లో తోడ్పాటు అందించారు. బ్రిటిష్ ప్రభుత్వంలో ఉద్యోగం చేస్తున్నప్పటికీ ఆయనలో దేశభక్తి అణువణువునా వుండేది.ఫజులుల్లాఖాన్ పేరిట 'ఫజల్లాబాద్' అనే గ్రామం ఏర్పడింది ఈ గ్రామానికి సమీపాన కొండమీద 'శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వరి స్వామి' వున్న ఆలయాన్ని ఆయన కట్టించి, ధూపదీప నైవేద్యాల కోసం 15 ఎకరాల భూమిని కేటాయించిన ఫజులుల్లా ఖాన్ మత సామరస్యత గొప్పతనాన్ని ఈ పుస్తకంలో రచయిత వివరించారు అని వారన్నారు.ఫజులుల్లాఖాన్ అల్లూరి పట్ల ప్రత్యేక గౌరవా భిమానాలతో ఆయనకు తోడుగా నిలవాలని నిర్ణయించుకున్నారు.అల్లూరి ప్రాణాలు కాపాడేందుకు విశేష కృషి చేశారు.1922 జులై 27న ఫజులుల్లా ఖాన్ మరణించిన తర్వాత అదే సంవత్సరం ఆగస్టు 22న చింతపల్లి పోలీసు స్టేషన్ మీద అల్లూరి సీతరామారాజు దాడిచేసి తన సమర పోరాటాన్ని ప్రారంభించాడు.ఇంకొకరు మదీనా అల్లూరి సీతారామరాజుకు తుపాకి శిక్షణ ఇచ్చి మన్యం పోరాటంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి షేక్ మదీనా అని వారు వివరించారు. ఈయన బ్రిటిష్ ప్రభుత్వంలో పోలీసు శాఖలో కానిస్టేబుల్గా పనిచేశారు. ఉద్యోగ విరమణ చేసి ప్రస్తుత కాకినాడ జిల్లా పెద్దాపురంలో వుండేవారు. 1922లో ప్రారంభమైన మన్యం తిరుగుబాటు క్రమంగా సాయుధ తిరుగుబాటుగా మారింది. అయితే ఆ ఉద్యమ నాయకుడు అల్లూరికి గాని ఆయన బృందంలోని ఇతరులకు గాని తుపాకి వినియోగించడం కొత్త. ఈ పరిస్థితుల్లో షేక్.మదీనాను రామరాజు సంప్రదించి శిక్షణ పొందినట్లు అందుబాటులో వున్న అనేక చారిత్రక ఆధారాలను ఈ పుస్తకంలో సయ్యద్ నశీర్ అహమ్మద్ వివరించటం జరిగిందని వారు తెలియజేశారు.ఇలాంటి చరిత్ర మీలాంటి విద్యార్థులకు ఎంతో అవసరమని భారతదేశంలో అనేక పోరాటాలలో ముస్లింల పాత్ర అత్యధికంగా ఉందని ఈ పాత్రలో అత్యధికంగా ముస్లిం మహిళలు పోరాటాలకు నడుం బిగించి ముందున్నారని వారు వివరించటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయేషా స్కూల్ హెడ్మాస్టర్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ మరియు షేక్ మదీనా పుస్తకావిష్కరణ



**తెనాలి డిసెంబరు 17,( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో)**
స్వాతంత్ర్య పోరాటంలో మన్యం ప్రాంతం నుండి ఆంగ్లేయులపై తిరుగుబాటు బావుట ఎగరవేసిన అల్లూరి సీతారామరాజుకు అండగా నిలిచిన, ఫజులుల్లాఖాన్ మరియు షేక్ మదీనా సాహసోపేతమైన వీరులని, తెనాలి కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ పసుపులేటి త్రిమూర్తులు అన్నారు. బుధవారం వహబ్ చౌక్ లోని లైబ్రరీలో ఫజులుల్లా ఖాన్, మరియు షేక్ మదీనా పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు ఎస్.ఎస్ .జహీర్ ఆధ్వర్యంలో ఆయన అధ్యక్షతన ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పసుపులేటి త్రిమూర్తులు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ముస్లింలు నిర్వహించిన పాత్ర,,వారు చేసిన త్యాగాలు, మరుగున పడిపోయాయని, ఇలాంటి పుస్తకాల్లో, చరిత్రను లిఖించి, సమాజానికి అందిస్తే, భావితరాలకు వారి త్యాగనిరతి తెలుస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం, అన్ని వర్గాలు, ప్రాణాలకు తెగించి పోరాడారని, వారిలో ముస్లింల పాత్ర కీలకమైనదని, ఈ పోరాటంలో ఎందరో ముస్లింలు అసువులు బాశారని, అటువంటి వారి, చరిత్రను భావితరాలకు, అందించిన, సయ్యద్ నశీర్ అహ్మద్ ను ప్రతి ఒక్కరు జ్ఞాపకం చేసుకోవాలన్నారు. వైసిపి నాయకులు షేక్ రహిమ మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో, ముస్లింలు నిర్వహించిన పాత్ర చరిత్రపుటల్లో నిలిచిపోయేందుకు సయ్యద్ నశీర్ అహ్మద్ చేసిన ప్రయత్నం గొప్పదని, అన్నారు. వక్ఫ్ బోర్డు డైరెక్టర్ మహమ్మద్ ఇస్మాయిల్ స్వాతంత్ర పోరాటంలో ముస్లింలు చేసిన త్యాగనిరతిని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ జాకీర్, షణ్ముఖేశ్వరరావు, లక్ష్యం డెల్టా బ్యూరో గుమ్మడి ప్రకాష్ రావు, అంబటి శ్యాంసాగర్. తదితరులు పాల్గొన్నారు.

## మ్యాజిక్ బస్ తో కెయూ అవగాహనా ఒప్పందం



**మచిలీపట్నం డిసెంబర్ 17 లక్ష్యం న్యూస్**

కృష్ణా యూనివర్సిటీ పలు సంస్థల తో చేసుకుంటున్న అవగాహన ఒప్పందాల్లో భాగంగా మంగళవారం నాడు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సంస్థ తో ఎం ఓ యూ కుదుర్చుకుంది.కిఈ ఒప్పందం లో భాగంగా మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సంస్థ ఐబీఎం సంస్థతో సమన్వయంగా రానున్న 11 నెలల కాలంలో కృష్ణా యూనివర్సిటీలోని కళాశాలలు, దాని అనుబంధ కళాశాలలకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక టూల్స్ తో లైఫ్ అండ్ ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ మీద విద్యార్థులకు శిక్షణా తరగతులు నిర్వహించనున్నది. పిమ్మట ఆ సంస్థ ఆధ్వర్యంలోనే కొన్ని బహుళ జాతి సంస్థలలో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ అవగాహన ఒప్పందంలో వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె రా%శీ%జీ, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, వర్సిటీ శిక్షణ, ఉపాధి అవకాశాల డైరెక్టర్ ఆచార్య వై కె సుందర కృష్ణ పాల్గొనగా మ్యాజిక్ బస్ సంస్థ నుండి డీజీఎం డి శేఖర్ బాబు, సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ సిహెచ్ మోహన్ సంస్థ ప్రతినిధులు శౌర్య, రత్న ప్రసాద్, పుష్పలత పాల్గొన్నారు.

## కొలువుదీరనున్నకల్పవల్లి కోపరేటివ్ సూపర్ బజార్ పాలకవర్గం



**గుంటూరు డిసెంబర్ 17 (లక్ష్యం న్యూస్ )**ప్రతిష్టాత్మకగుంటూరు కల్పవల్లి కో-ఆపరేటివ్ స్టోర్స్ (సూపర్ బజార్) కు ప్రభుత్వం కొత్త పాలకవర్గాన్ని నియమించింది. ఈ మేరకు వ్యవసాయ, సహకార శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ముగ్గురు సభ్యులతో కూడిన నాన్-అఫీషియల్ కమిటీని ఏర్పాటు చేశారు. పర్సన్-ఇన్-చార్జ్ గా పొన్నగంటి భారతీ దేవి, సభ్య లుగా ఉప్పతల సాంబశివరావు, చింతకాయల వెంకట సాయి నియమితులయ్యారు. బుధవారం నాడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవిని మర్యాద పూర్వకంగా కలుసుకొని, తమ నియామకానికి కృషి చేసినందుకుభారతీదేవి, సాంబశివరావు, వెంకట సాయి ధన్యవాదాలు తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ అనేది హక్కు బిక్ష కాదు
## మున్సిపల్ కమిషనర్ వాకమల్ల నర్సింహారెడ్డి



బద్వేలు డిసెంబర్,17 లక్ష్యం న్యూస్:బద్వేలు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో బుధవారం జాతీయ పెన్షనర్స్ డే జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాకమల్ల నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ అనేది హక్కు అని ఎవరి దయాదాక్షిణ్యాల మీద వచ్చే బిక్ష కాద అన్నారు. జాతీయ పెన్షన్ డే సందర్భంగా బద్వేలు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ రామ్మూర్తి మాట్లాడుతూ పెన్షన్ అనేది ప్రతి ఉద్యోగి రిటైర్డ్ అయిన తర్వాత వచ్చే హక్కుగా భావించి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఎన్జీవో అధ్యక్షులు నర్సింహారెడ్డి మాట్లాడుతూ 1982 సంవత్సరంలో పెన్షన్ వచ్చే దానికి డి.ఎస్. నకర సుప్రీంకోర్టులో పోరాడి, న్యాయమూర్తులైన చంద్రచూడ్ ఆధ్వర్యంలో పెన్షన్ పొందేందుకు కృషి చేయడం ప్రతి ఒక్క పెన్షన్ దారుడు రుణపడి ఉన్నారని అన్నారు అప్పటినుండి తెలిసిన అనేది హక్కుగా భావిస్తున్నారని అన్నారు. బద్వేలు యూనిట్ అధ్యక్షులురామసుబ్బారెడ్డి మాట్లాడుతూ పెన్షనర్స్ డే సందర్భంగా మనమందరం డి.ఎస్.నకరా ను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో బద్వేలు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి ఉప ఖజానా అధికారి రామకృష్ణయ్య బద్వేలు పెన్షన్ అసోసియేషన్ కార్యదర్శి బ్రహ్మయ్య కోశాధికారి గంగన్న ఆర్గనైజింగ్ కార్యదర్శి రవీందర్ నాథ్ అసోసియేట్ అధ్యక్షులు గంజికుంట పుల్లయ్య గౌరవ సలహాదారు గడి పుల్లం రాజు ధనుంజయ ఉపాధ్యక్షులు ఆనందరావు ముల్లపాటి పిచ్చయ్య రామసుబ్బయ్య శ్రీరాములు రాఘవరెడ్డి లక్ష్మి నరసయ్య చిన్న రాయురాయుడు తదితరులు పాల్గొన్నారు, కార్యక్రమం అనంతరం 11 మంది 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రిటైర్డ్ ఉద్యోగులు నిండిన వారిని ఘనంగా సత్కరించడం జరిగింది.

## ఉపాధి హామీ పథకం మార్పు వద్దు




**టంగుటూరు డిసెంబర్ 17 లక్ష్యం న్యూస్**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 ను, రద్దుచేసి 2025 పేరుతో 197వ బిల్లును రూపొందించటాన్ని వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తూ, సంబంధిత ప్రతులను గురువారం టంగుటూరు బొమ్మల సెంటర్లో దగ్ధం చేశారు.ఈ సందర్భంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వి మోజెస్ పాల్గొని చట్టం రద్దు వల్ల వ్యవసాయ కార్మికులు ఎంతగా నష్టపోతారు వివరించారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించబోయే చట్టం తలలేని మొండంగా తయారవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త చట్టం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే చర్యలు ఏమీ లేవని, ఇటువంటి చట్టం వల్ల వ్యవసాయ కార్మికులకు ఏమి ఉపయోగం ఉందని మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి రాము మాట్లాడుతూ గతంలో ఉపాధి పథకానికి 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం అందించేదని 10 శాతం నిధులు ఆయా రాష్ట్రాలు అందించడం జరిగిందనికానీ ఈ నూతన చట్టం వలన 40 శాతం రాష్ట్రాలు భరించాల్సి వస్తుందని తద్వారా ఆయా రాష్ట్రాలపై అదనపు భారం పడుతుందన్నారు. ఇటువంటి చర్యల వలన భారం భరించలేని రాష్ట్రాలు చట్టాన్ని నిర్వీర్యం చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికులకు ఎటువంటి ప్రయోజనం చేకూర్చని నూతన బిల్లుని ఉపసంహరించుకొని పాత చట్టాన్ని కొనసాగించాలని లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ నిరసన ప్రదర్శనలో వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు జి అంకయ్య ,టి సుబ్బారావు, కె యలమంద, యం యానాది, ఇ. ఏసుబాబు, టి నారాయణరావు, ఇంకా కాశి విశ్వనాధ్, తిరుమల రావు, కోదండమ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ కమిషన్ లో కొందరు ఉద్యోగుల పని తీరు
# ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తోంది

- ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలి
- క్రైస్తవ ఐక్యవేదిక ప్రతినిధుల డిమాండ్

**మంగళగిరి డిసెంబర్ 17 ( లక్ష్యం న్యూస్)**

మైనార్టీ కమిషన్ లో పని చేసే కొందరు ఉద్యోగుల నిర్లక్ష్య వైఖరి వలన క్రైస్తవులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని క్రైస్తవ ఐక్యవేదిక జనరల్ సెక్రటరీ బైనగిరి జాషువా డేనియల్ ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీ కమిషన్ లో పని చేసే పలువురు ఉద్యోగుల వైఖరిని ఖండిస్తూ, బుధవారం ఉదయం మంగళగిరిలోని ప్రెస్ క్లబ్ నందు క్రైస్తవ ఐక్య వేదిక ప్రతినిధులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక జనరల్ సెక్రెటరీ జాషువా డానియల్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రైస్తవుల ప్రయోజనార్థం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని తెలిపారు. పాస్టర్లకు గౌరవ వేతనం, క్రైస్తవుల రక్షణ నిమిత్తం ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఈ విధంగా క్రైస్తవులకు మేలు చేస్తుంటే కమిషన్ లోని కొందరు ఉద్యోగులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకు వస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వివిధ క్రైస్తవ సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఏపీ స్టేట్ మైనార్టీ కమిషన్ కార్యాలయంలో అవసరమైన ఆధారాలతో కూడిన ఫిర్యాదును




అందజేసినట్టు చెప్పారు. బాధ్యులపై చర్యలకు కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. నవంబర్ 25.2025 న తమకు ప్రాణ భయం ఉన్నదని పేర్కొంటూ, కొందరు కమిషన్ కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారని చెప్పారు. విచారించి తగు చర్యలు తీసుకోవాలంటూ, కర్నూలు పోలీసులను ఆదేశించినట్లు చెప్పారు. కమిషన్ ఇచ్చిన ఆదేశాలను సెక్రటరీ త్రొక్కి పెట్టారని మండి పడ్డారు. ఇది ఓ మచ్చు తునక మాత్రమేనని అన్నారు. కమిషన్ ఇచ్చిన చట్ట బద్ధమైన ఆదేశాలను అమలు చేయకుండా ఉండటం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ఇలా వ్యవహరించటం కమిషన్ ను అవమానించడంతో పాటు క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీయటమేనని పేర్కొన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావటమే లక్ష్యంగా సదరు ఉద్యోగులు పని చేస్తున్నారా అన్న అనుమానం కలుగుతోందని ఆరోపించారు. దేవుడు కరుణించినా, పూజారి వరం ఇవ్వటం లేదు అన్న చందంగా పరిస్థితి మారిందని అన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం స్పందించి క్రిస్టియన్ కమిషన్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉంటుందని సూచించారు. క్రిస్టియన్ మైనార్టీ నాయకులు, రాజకీయ వ్యూహ కర్త తాళ్లూరి జయ ప్రశాంత్ మాట్లాడుతూ, మైనార్టీ కమిషన్ ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకుండా కమిషన్ లోని గత ప్రభుత్వ హయాంలో నియమించబడిన పలువురు ఉద్యోగులు తీవ్రంగా జాప్యం చేస్తున్నారని, దీని వలన ప్రశాంత వాతావరణంలో క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకునే పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, మైనార్టీ మినిస్టర్ లను కలిసి సమస్యను వివరిస్తామని చెప్పారు. క్రిస్టియన్ మైనార్టీ నాయకులు అబ్రహం మాట్లాడుతూ, దీర్ఘ కాలంగా క్రైస్తవుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. కమిషన్ లోని పలువురు ఉద్యోగులు వాటిని పరిష్కరించకుండా ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో క్రైస్తవ ఐక్య వేదిక జేఏసీ

## పెన్షనర్ల ఆకాంక్షలు కూటమి ప్రభుత్వం నెరవేర్చుతుంది

**-నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్**
**-ఘనంగా పెన్షనర్ల దినోత్సవంనకారాకు ఘనంగా నివాళులు**
**- పెన్షనర్లకు సన్మానం**

అవనిగడ్డ: డిసెంబర్ 17 లక్ష్యం న్యూస్పెన్షనర్ల ఆకాంక్షలు కూటమి ప్రభుత్వం నెరవేర్చుతుందని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. బుధవారం అవనిగడ్డలో పెన్షనర్ల కార్యాలయంలో పెన్షనర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పెన్షన్ల సాధకుడు డీఎస్ నకారా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ పెన్షనర్ల అసోసియేషన్ పెద్దలు పెన్షనర్లకు అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. ముఖ్యంగా ఈరోజుల్లో సైబర్ నేరగాళ్ళు, డిజిటల్ అరెస్ట్ మోసగాళ్ళ వలలో చిక్కి అనేకమంది పెన్షనర్లు లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్న నేపథ్యంలో పెన్షనర్లకు పోలీస్ శాఖ ద్వారా అవగాహన కలిగించటం మంచి కార్యక్రమం అన్నారు. పెన్షనర్ల కోరికలను కూటమి ప్రభుత్వం సానుకూలంగా పరిష్కారం చేస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అప్పులఊబిలో కూరుకుపోయి ఆర్థికంగా చితికిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ, మరోవైపు ఒకటో తేదీ పెన్షనర్లకు పెన్షన్లు అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఎం.రామకృష్ణ, కార్యదర్శి అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో వెంకట్రామ్ పెన్షనర్లను ఘనంగా సత్కరించారు. తహసీల్దార్ కే.నాగమల్లేశ్వరరావు,



సీఐ యువకుమార్, స్టేట్ బ్యాంకు బీఎం నరేష్ చంద్, అసోసియేషన్ పెద్దలు పాల్గొన్నారు.

## గత పాలకులు తమకు చేసిన మోసాన్ని
## క్రైస్తవ సమాజం ఎప్పటికీ మరువకూడదు : ప్రత్తిపాటి

- ఏసుక్రీస్తు బోధనలు, సన్మార్గం, బోధనలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయం.
- సచివాలయ సిబ్బంది నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట, డిసెంబర్ -17 (లక్ష్యం న్యూస్)**

కూటమిప్రభుత్వం మైనారిటీ వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, క్రైస్తవ సంఘాల బలోపేతానికి సహకారం అందిస్తోందని, క్రైస్తవ సమాజాన్ని ఓటు బ్యాంకుగా వినియోగించుకొని గతపాలకుల తమకు చేసిన మోసాన్ని క్రైస్తవ సోదరులు ఎప్పటికీ మరువకూడదని మాజీమంత్రి, శాసనసభ్యు లు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.పట్టణంలోని వెంకటేశ్ గ్రాండ్ హోటల్ నందు నియోజకవర్గ సచివాలయ సిబ్బంది నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రత్తిపాటి.ముందుగా కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ప్రభుత్వ పథకాల్ని, సేవల్ని ప్రజలకు చేరువ చేస్తున్న సచివాలయ సిబ్బంది.పండుగల నిర్వహణ లోనూ ప్రజల్ని భాగస్వాముల్ని చేస్తూ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ప్రత్తిపాటి కొనియా డారు. ప్రపంచ పండుగ అయిన క్రిస్మస్ మత సామరస్యానికి, శాంతికి, ప్రేమకు, ఐక్యతకు ప్రతిరూపమన్న ప్రత్తిపాటి. ఏసుక్రీస్తు చూపిన సన్మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు






పఠాన్ సమాధ్ ఖాన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ డీఈ అబ్దుల్ రహీమ్, టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాతో మరింత సమర్ధవంతంగా పోలీస్ విధుల నిర్వహణ



- వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్
- నేరాల నియంత్రణకు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు, ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్
- కెమెరాతో ప్రత్యేక నిఘా జిల్లా ఎస్.పి
- యు.సి.ఐ.ఎల్ తరపున జిల్లా పోలీస్ శాఖకు రెండు అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వితరణగా
- అందచేసిన కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా ఎస్.పి

**కడప బ్యూరో డిసెంబర్,17లక్ష్యం న్యూస్:**

శాంతిభద్రత ల పరిరక్షణ ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ మరియు ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు వేముల మండలంలోని యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యు.సి.ఐ.ఎల్) తరపున రూ. 3 లక్షల విలువైన రెండు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డిజెఐ ఎయిర్ 3ఎస్ ఫ్లై మోర్ డ్రోన్ కెమెరాలను జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ కంపెనీ ప్రతినిధులు అందచేశారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి.ఎస్.ఆర్) లో భాగంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్.పి కి కంపెనీ జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్ అందచేశారు. ఈ రెండు అత్యాధునిక డ్రోన్లను పులివెందుల సబ్ డివిజన్ లోని పోలీస్ స్టేషన్ల పరిధిలో వినియోగించేందుకు పులివెందుల డి.ఎస్.పి బి.మురళికి అందచేశారు. తమ వంతు సామాజిక బాధ్యతలో భాగంగా పోలీస్ శాఖకు డ్రోన్ కెమెరాలను అందచేసినందుకు కంపెనీ యాజమాన్యానికి జిల్లా ఎస్.పి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా నేరాల నియంత్రణ, జూద కార్యకలాపాలు మరియు బహిరంగ మద్యపానం ఎక్కడ జరిగినా డ్రోన్ టెక్నాలజీతో పసిగడతామని, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని, పోలీసులకు ఒక "డేగ కన్ను" లాగా ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల సహకారంతో నేర నియంత్రణ మరింత సమర్థంగా నిర్వహించగలమన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షించడంలో సాంకేతికత యొక్క పాత్ర కీలకమైనదన్నారు. ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న పట్టణ, శివారు ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. విజిబుల్ పోలీసింగ్, వివిధ విఐపిల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందని, ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పులివెందుల డి.ఎస్.పి బి.మురళి, ఆర్.కె వ్యాలీ సి.ఐ ఉలసయ్య, వేముల ఎస్.ఐ ప్రవీణ్ కుమార్, యు.సి.ఐ.ఎల్ డి.జి.ఎం కిషోర్ భగత్, సి.ఎస్.ఆర్ ఇంచార్జ్ నవీన్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ (పర్సనెల్) తారక్ పాల్గొన్నారు.

# జీవితాన్ని దేశానికి అంకితం చేసిన వ్యక్తి అటల్ బిహారీ వాజ్ పేయి

**- అటల్ జీ అంటేనే నమ్మకం, అభివృద్ధి, సుపరిపాలనలి**
**- తెలుగుజాతి అటల్ బిహారీ వాజ్ పేయికి రుణపడి ఉంటుంది**
**-ఆర్థికంగా ఎదగడమే కాదు.. నైతిక విలువలు కూడా చాలా ముఖ్యం**
**- నాకు స్ఫూర్తినిచ్చిన నాయకుడు అటల్ బిహారీ వాజ్ పేయి మచిలీపట్నంలో అటల్ సందేశ్-మోదీ సుపరిపాలన యాత్రలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్**
**- భారత మాజీ ప్రధాని మంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహం ఆవిష్కరణ**

**మచిలీపట్నం: డిసెంబరు 17 లక్ష్యం న్యూస్**

జీవితాన్ని దేశానికి అంకితం చేసిన వ్యక్తి అటల్ బిహారీ వాజ్ పేయి. అటల్ జీ అంటేనే నమ్మకం, అభివృద్ధి సుపరిపాలన అని రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఎన్డీయే ఆధ్వర్యంలో నిర్వహించిన అటల్ సందేశ్- మోదీ సుపరిపాలన బస్సు యాత్రలో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూ హౌసింగ్ బోర్డ్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన వాజ్ పేయి కాంస్య విగ్రహాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఈ రోజు వాజ్ పేయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనడం, విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నా. అటల్ సందేశ్-మోదీ సుపరిపాలన యాత్ర ధర్మవరంలో ప్రారంభమైంది. ఈ నెల 25న అమరావతిలో యాత్ర ముగుస్తుంది. అటల్ జీ గొప్పదనమే కాదు.. ఆయన సమాజానికి చేసిన సేవ, ఆయన నైతిక విలువలపై మాట్లాడుకోవాల్సిన అవసరం ఉంది. ఒక మత్స్యకార గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఆనాటి సింగపూర్ ప్రధాని లీ క్వాన్ యూ, మొత్తం భారతదేశాన్ని కలిసికట్టుగా ముందుగా తీసుకెళ్లిన అటల్ బిహారీ వాజ్ పేయి గారిని నేను ఆదర్శంగా తీసుకున్నాను.

**అటల్ జీ అంటేనే నమ్మకం, అభివృద్ధి సుపరిపాలన**

సమాజంలో నైతిక విలువలు పెంపొందించేందుకు నేను కృషి చేస్తున్నాను. సమాజంలో నైతిక విలువలు అంటే ఏంటో చూపించిన గొప్ప వ్యక్తి వాజ్ పేయి గారు. ఆయన గురించి ఎవరిని అడిగినా గొప్పగా చెబుతారు. ప్రతిపక్షమే లేని వ్యక్తి వాజ్ పేయి గారు. చిన్నవయసు నుంచే ఆయన జీవితాన్ని కవిత్వానికి, దేశానికి అంకితం చేశారు. 18 ఏళ్ల వయసులోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. దేశం కోసం జైలుకు వెళ్లారు. అటల్ బిహారీ వాజ్ పేయి అంటేనే నమ్మకం, అటల్ జీ అంటేనే అభివృద్ధి, అటల్ జీ అంటేనే సుపరిపాలన. ఆయన మూడుసార్లు ప్రధాని అయ్యారు. మొదటిసారి కేవలం 13 రోజులే ప్రధానిగా ఉన్నారు. మెజార్టీ లేకపోయినా ఎట్టిపరిస్థితుల్లోనూ మద్దతు సాధించాలని కోరుకుంటారు. కానీ నైతిక విలువల కోసం నిలబడ్డారు. తర్వాత ఆయనకు తిరుగే లేకుండా పోయింది.

**దేశ భద్రత, అభివృద్ధికి కృషి చేశారు**

ఫోఖ్రాన్ లో న్యూక్లియర్ టెస్ట్ నిర్వహించారు. దేశ భద్రత కోసమే న్యూక్లియర్ టెస్ట్ అని చెప్పిన గొప్ప వ్యక్తి వాజ్ పేయి గారు. కార్గిల్ లో పాక్ దురాక్రమణను సమర్థంగా తిప్పికొట్టారు. ఈ రోజు ఆయనను మనం స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. ఓ వైపు దేశభద్రత, దేశ అభివృద్ధిని ఆయన ముందుకు తీసుకెళ్లారు. స్వర్ణ చతుర్భుజి తీసుకువచ్చారు. అద్భుతమైన రోడ్లు వేశారు. చంద్రబాబు గారు కోరితే టెలికాం మొత్తం డీరెగ్యులరైజేషన్ చేశారు. అహర్నిశలు కష్టపడి సంస్కరణలు తీసుకువచ్చారు. ఈ రోజు అద్భుతమైన ఎయిర్ పోర్టులు చూస్తున్నామంటే కారణం అటల్ బిహారీ వాజ్ పేయి గారి సంస్కరణలే.

**తెలుగుజాతి అటల్ బిహారీ వాజ్ పేయికి రుణపడి ఉంటుంది**

దేశాన్ని, హిందీని ఎల్లప్పుడూ ప్రేమించేవారు. యునైటెడ్ నేషన్ లో హిందీలో మాట్లాడి స్టాండింగ్ ఓవేషన్ పొందిన గొప్ప వ్యక్తి వాజ్ పేయి గారు. నాకు అటల్ జీ గారిని కలిసే



అవకాశం దక్కలేదు. ఆయన గురించి చంద్రబాబు గారి వద్ద తెలుసుకున్నాను. వారిద్దరి మధ్య ప్రేమ చూస్తే ఒక తండ్రికి, కుమారుడికి మధ్య ఉన్న ప్రేమ. ఆనాడు ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు ఢిల్లీకి వెళితే.. కుమారుడు వస్తే తండ్రి ఎంత సంతోషపడతారో ఆ విధంగా వాజ్ పేయి గారు ఆనందపడేవారు. 1998లోనే ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడింది. ఈ రోజు హైదరాబాద్ అభివృద్ధికి కారణం వాజ్ పేయి గారు. ఐఎస్ బీ సంస్థ కావాలని చంద్రబాబు కోరితే కలిసికట్టుగా తీసుకువచ్చారు. బీమా నియంత్రణ సంస్థను హైదరాబాద్ లో ఏర్పాటుచేశారు. ఆఫ్రో-ఏషియన్ గేమ్స్ నిర్వహణకు నిధులు కేటాయించిన వ్యక్తి వాజ్ పేయి గారు. తెలుగుజాతి ఆయనకు రుణపడి ఉంటుంది. ఇండియా ఫస్ట్ అనేది వాజ్ పేయి ఆలోచన. దేశాన్ని బలోపేతం చేసేందుకు అహర్నిశలు కష్టపడ్డారు. ప్రధానిగా అనేక సంక్షోభాలు ఎదుర్కొన్నారు. ఏనాడు అధైర్యపడలేదు. కలిసికట్టుగా ముందుకు వెళదామని చెప్పిన గొప్ప వ్యక్తి ఆయన

**వాజ్ పేయి మార్గంలోనే ప్రధాని మోదీ వెళ్తున్నారు**

వాజ్ పేయి గారి మార్గంలోనే ప్రధాని మోదీ గారు వెళు ్న్నారు. ప్రధానమంత్రి గారికి కూడా యువకులంటే చాలా ఇష్టం. వారికి అండగా నిలుస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పొరుగుదేశానికి గట్టిగా బుద్ధి చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుంటే.. ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ నడుస్తోంది. గడిచిన 18 నెలల్లో ఏపీకి పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చాయంటే, ఆర్థికంగా కేంద్ర ప్రభుత్వం అండగా నిలిచిందంటే 2024 ఎన్నికల్లో అందరం కలిసి సాధించుకున్న విజయమే కారణం. 175 స్థానాల్లో 164 స్థానాల్లో కూటమి గెలిచింది. ఒక పవిత్ర బాధ్యత మా భుజస్కందాలపై ఉంది. మేం అందరం కలిసికట్టుగా ముందుకు తీసుకెళతాం. రాష్ట్రాన్ని అభివృద్ధి దారిలో పెడతాం. రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.

**ఆర్థికంగా ఎదగడమే కాదు.. నైతిక విలువలు కూడా చాలా ముఖ్యం**

ఏ మార్గం అయితే అటల్ జీ మనకు చూపించారో ఆ మార్గంలో మనం నడవాలి. ప్రధాని గారు 2047 నాటికి దేశం అభివృద్ధి సాధించాలని చెబుతున్నారు. ఆర్థికంగా ఎదగడమే కాదు.. నైతిక విలువలు కూడా చాలా ముఖ్యం. ప్రభుత్వ పాఠశాలల్లో నైతిక విలువల గురించి బోధిస్తున్నాం. నైతిక విలువలు లేని సమాజం సమాజమే కాదు. అందుకే అటల్ జీని ఆదర్శంగా తీసుకుని నైతిక విలువలు పెంచుకోవాలి. దేశాన్ని, రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలి. మొదటి విగ్రహం మంగళగిరిలోనే ఏర్పాటుచేస్తామని కోరాను. కార్యక్రమం ముగిసిన తర్వాత వాజ్ పేయి గారి పెద్ద విగ్రహం మంగళగిరి నియోజకవర్గంలో ఏర్పాటుచేస్తాం. నన్ను ఇన్ స్పైర్ చేసిన నాయకుడు అటల్ బిహారీ వాజ్ పేయి గారు. నేను పట్టుదల, కమిట్ మెంట్ తో పనిచేస్తున్నానంటే కారణం వాజ్ పేయి గారు. ఆయన మార్గంలోనే నడుస్తానని మీ అందరికీ హామీ ఇస్తున్నానని అన్నారు.

**మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ..** భారత రత్న, సంస్కరణల ధీశాలిగా పేరొందిన వాజ్‌పేయి విగ్రహం బందరులో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. ఒకప్పుడు అన్న ఎన్టీఆర్ రాజకీయ సంక్షోభంలో చిక్కుకున్నప్పుడు వాజ్ పేయి అండగా నిలిచారు. తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు తోడుగా నిలిచి దేశ అభివృద్ధికి తోడ్పాటునందించారు.

కూటమి పాలనలోనే రాష్ట్రం దేశం ఎప్పుడూ అభివృద్ధి బాటలో నడుస్తోంది. అందుకే ప్రజలు ఈ సారి ఏకంగా 94శాతం సీట్లు అందించి అండగా నిలిచారు. విప్లవాత్మక మార్పులతో రాష్ట్రాన్ని అభ్యున్నతి పథంలో నడిచేందుకు మద్దతు పలికారు. ప్రజల సహకారం కారణంగానే నేడు ప్రపంచ దేశాలతో భారత దేశాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నాం. మరోవైపు ఏపీని కూడా ఇతర రాష్ట్రాల కంటే మెండుగా అభివృద్ధి చేస్తున్నాం. ప్రపంచ వ్యాప్తంగా ఉండే అనేక కంపెనీలను ఏపీకి తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు, రాష్ట్రానికి ఆదాయం సమకూర్చేందుకు కట్టుబడ పని చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో శాసనమండలి బీజేపీ పక్షనేత సోము వీర్రాజు, పెడన, పామర్రు, గుడివాడ, అవనిగడ్డ, పెనమలూరు, పశ్చిమ విజయవాడ నియోజకవర్గాల శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, వెనిగండ్ల రాము, మండలి బుద్ధ ప్రసాద్, బోడె ప్రసాద్, సుజనా చౌదరి, 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్) ఛైర్మన్ బండి రామకృష్ణ, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్ట ప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్,మాజీ శాసనసభ్యులు బూరగడ్డ వేదవ్యాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, పీవీ గజేంద్రరావు తదితర కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాన్ని పెన్షనర్స్ మరువకూడదు:- ప్రత్తిపాటి



**భావితరాల కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వ ప్రగతిలో విశ్రాంత ఉద్యోగులు భాగస్వాములు కావాలి.**
**రిటైర్డ్ ఉద్యోగుల సన్మాన కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట, డిసెంబర్ -17 (లక్ష్యం న్యూస్)

పట్టణంలో ఉన్న పెన్షనర్స్ భవన్ నందు బుధవారం ఉదయం రిటైర్డ్ ఉద్యోగుల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరయ్యారు. ముందుగా రిటైర్డ్ ఉద్యోగుల్ని సన్మానించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సమర్థత వల్ల తమకు అందుతున్న ప్రయోజనాలు,ఉద్యోగాల భర్తీపై పెన్షనర్స్ ఆలోచన చేయాలని, దిగజారిన రాష్ట్ర ఆర్థికపరిస్థితిని చక్కబెడుతూనే, ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మంచిని, అభివృద్ధిని తెలియజేశారు. విశ్రాంత ఉద్యోగులు గత ప్రభుత్వం తమకు చేసిన అన్యాయాన్ని, రాష్ట్రానికి చేసిన ఆర్థికవిధ్వంసాన్ని ఎప్పటికీ మరువకూడదని, తమ బిడ్డలైన భావితరాల భవిష్యత్ కోసం పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రత్తిపాటి సూచించారు. 15 ఏళ్లు కూటమిప్రభుత్వం అధికారంలో ఉంటేనే సర్వీస్ లో ఉన్న ఉద్యోగులతో పాటు, పెన్షనర్స్ కు కూడా విస్తృత ప్రయోజనం చేకూరుతుందన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, గౌరవాధ్యక్షులు లంకా ఆదినారాయణ రెడ్డి, చుక్కా విన్సెంట్ పాల్, బి. వెంకటప్ప, బిట్రా నాగేశ్వరరావు, కె. జాషువా, ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నేత అంబటి తిరుపతి రావు పై దాడి హేయమైన చర్య...

## జనసేన గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య

**మంగళగిరి (లక్ష్యం న్యూస్):** జనసేన తాడేపల్లి మండల అధ్యక్షుడు అంబటి తిరుపతి రావు పై దాడి చేసిన వై.సి.పి పార్టీ దోషులను కఠినంగా శిక్షించాలని గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య బుధవారం నాడు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించినారు. గత ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ చేసిన అఘాయిత్యాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అయినా కాని ఇప్పటివరకు వారి తీరు మారలేదని అన్నారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలకు మేలైన పరిపాలనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ లు తమ శక్తి కొలది కేంద్ర ప్రభుత్వం నుండి నిధులను రాబడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనించే విధంగా పరిపాలన సాగిస్తున్నారని ఉప్పు వెంకటరత్తయ్య తెలియజేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ లో ప్రజలు విప్లవాత్మకమైన తీర్పు ఇచ్చినా వై.సి.పి పార్టీ నాయకుల తీరు మారకపోవడం సిగ్గు చేటని తెలిపారు . త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం దోషులు ఏంతటీ వారైన కాని వారిపై గట్టి చర్యలు తీసుకోవాలని ఉప్పు వెంకటరత్తయ్య డిమాండ్ చేశారు.



# అర్హులైన విలేకర్లకు ఇళ్లస్థలాలు అప్పగించండి....

## - జిల్లా కలెక్టర్ కు లంకిశెట్టి బాలాజీ విజ్ఞప్తి...

**మచిలీపట్నం, డిసెంబర్ 17 లక్ష్యం న్యూస్**

ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన మచిలీపట్నంలో అర్హులైన విలేకరులకు అందజేయవలసిన ఇళ్లస్థలాలను అందించకపోవడం బాధాకరమని తక్షణమే జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నంలో అర్హులైన విలేకరులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను అప్పగించాలని మచిలీపట్నం అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ జిల్లా కలెక్టర్ డి. కే. బాలాజీని డిమాండ్ చేశారు. కృష్ణా జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని విలేకరులకు న్యాయం చేయాలని బాలాజీ కోరారు. బుధవారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ముఖ్య కేంద్రంలో అతి తక్కువ వేతనాలతో జర్నలిజం నమ్ముకుని ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న విలేకరులకు బైపాస్ రోడ్డు సత్యా కన్వెన్షన్ ఎదురుగా స్థలాలు కేటాయించి సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ స్థలాలను విలేకరులు అందించకపోవడం శోచనీయమని బాలాజీ అన్నారు. స్థానిక రాజకీయ నాయకుల ఎత్తు పైఎత్తులలో విలేకరులు నలిగిపోతున్నారని బాలాజీ అన్నారు. 40 మందికి పట్టాలు ఇచ్చి స్థలాలు అందించకపోవడం ఎంతవరకు సమంజసం అని బాలాజీ ప్రశ్నించారు. విలేకరులందరికీ బి.పి.ఎల్ కోటాలో కేటాయించిన స్థలాలు ఇవ్వడానికి చట్టపరంగా ఎటువంటి ఇబ్బందులు లేవని బాలాజీ అన్నారు. కేవలం నాయకులు వాళ్ల పరపతిని పెంచుకోవడం కోసం ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని బాలాజీ అన్నారు.పత్రిక యాజమాన్యం గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల అక్రిడేషన్లు కూడా ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, విలేకరులు పిల్లలకు పాఠశాలల్లో ఇవ్వాల్సిన ఫీజు రాయితీలు , భీమా సౌకర్యం బస్ పాస్ లు అందడం లేదని బాలాజీ అన్నారు. పత్రిక విలేకరులు లేకుండా ఏ కార్యక్రమం జరగదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని బాలాజీ అన్నారు. ప్రతి విషయానికి పత్రిక విలేకరుల సహాయ సహకారాలు కోరుకునే అధికారులు వారికి కేటాయించిన ఇళ్ల స్థలాలను చట్టప్రకారం ఇవ్వకుండా తొక్కి పెట్టడం సమంజసం కాదని బాలాజీ అన్నారు. మచిలీపట్నంలో విలేకరులకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లోనూ తక్షణమే అందజేయాలని లేని పక్షంలో రాష్ట్ర హైకోర్టులో రిట్ పిటిషన్ ద్వారా వారికి ఉచితంగా అన్యాయం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు బాలాజీ తెలియజేశారు. లక్షల రూపాయలలో జీతాలు తీసుకునే అధికారులు లక్షల రూపాయలతో ప్రభుత్వ సదుపాయాలు పొందే రాజకీయ నాయకులకు దయనీయ పరిస్థితుల్లో ఉన్న విలేకరులు పై మమకారం లేకపోవడం సిగ్గుచేటు అని బాలాజీ అన్నారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు బాలసౌరి ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర జోక్యం చేసుకొని విలేకరులకు మచిలీపట్నంలో సలాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని బాలాజీ కోరారు.

## అక్కినేని కళాశాలకు

# హీరో నాగార్జున రూ.2కోట్ల విరాళం




**గుడివాడ : డిసెంబర్ 17 లక్ష్యం న్యూస్**

కృష్ణాజిల్లా గుడివాడలో ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవాలను సినీ నటుడు అక్కినేని నాగార్జున ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అక్కినేని నాగార్జున కళాశాల నూతన భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులకు ఉపకార వేతనాల కోసం రూ.2 కోట్లు విరాళం ప్రకటించారు. 1959లో ఏఎన్నార్ కళాశాలకు నాగేశ్వరరావు రూ. లక్ష విరాళం అందించారని గుర్తుచేశారు. ఈ వేడుకలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూడా పాల్గొన్నారు.

# పేద విద్యార్థులను ఆదుకోవడంలో

## దాతలు ముందుకు రావాలి..

## కె యు ఉపకులపతిఆచార్య కూన రాంజీ



**మచిలీపట్నం, డిసెంబరు 17 లక్ష్యం న్యూస్**

పేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు,స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలనికృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కూన రాంజీ అన్నారు.కృష్ణా విశ్వవిద్యాలయంలోఎంసీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నకొడాలి ఆకాష్ బ్రైన్ వ్యాధితో బాధపడుతున్నాడు.అతనికి ఆపరేషన్ నిమిత్తం కావలసిన సొమ్ములో కొంతసొమ్ము సాయం అందించేందుకుమానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు వచ్చింది.ఉపకులపతికి సంస్థ అధ్యక్షుడు జి కిషోర్,కార్యదర్శి డా హసీంబేగ్, ఉపాధ్యక్షుడు బొమ్మిరెడ్డి స్వామి, జిల్లా కో కన్వీనర్ ముదిగొండ శాస్త్రి లురూ 25 వేలు ఆర్థిక సాయం అందచేశారు.ఈ సందర్భంగా ఉపకులపతి రాంజీ మాట్లాడుతూ,విశ్వవిద్యాలయం విద్యార్థులుఒక లక్షా యాభై వేలు పోగు చేసి ఇచ్చారన్నారు.తోటి స్నేహితుని ఆదుకోవడంలోవిద్యార్థులు చూపిన చొరవస్నేహానికి దర్పణంగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న తెలుగుదేశం

# నవతరం పార్టీ ఎస్.కె కరీం

**బాపట్ల, డిసెంబర్ 17,( లక్ష్యం న్యూస్ ) :**



ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీని తెలుగుదేశం పార్టీ నిలబెట్టుకుందని నవతరం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎస్ కె కరీం అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదర, సోదరీలకు ఒక్కొక్కరికి ఆదాయంతో సంబంధం లేకుండా లక్ష రూపాయలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.విజయవాడ ఎంబార్కెషన్ పాయింట్ నుంచి హజ్ యాత్రకు వెళ్లే వారికి ఈ సహాయం అందుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేశారు.మైనారిటీల అభివృద్ధి, వెలుగు చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO

## పులివెందులలో తెలుగుదేశం పార్టీలో వైయస్సార్సీపి పార్టీ నాయకులు భారీ చేరికలు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేరంగుల చంద్రశేఖర్ చేరిక

**వేంపల్లి డిసెంబర్,17 లక్ష్యం న్యూస్:**
టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి సమక్షంలో కండువా కప్పి ఆహ్వానం.కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె మండలంలో పులివెందుల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో నిర్వహించిన. ఈ కార్యక్రమంలో వైసీపీ కీలక నేత దేరంగుల చంద్రశేఖర్ తో సహా పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్ప గారి శ్రీనివాసరెడ్డి పాల్గొని టీడీపీ పార్టీ కండువాలు కప్పి నూతనంగా చేరిన నాయకులను సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలతో వైసీపీ పార్టీ నుంచి విసిగిపోయిన నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గంలో టీడీపీ బలం రోజు రోజుకు పెరుగుతోందని, కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలకు విశ్వాసం మరింత బలపడుతోందని అన్నారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం బాధ్యతలు కల్పిస్తూ



పులివెందుల అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జాతిపిత పేరులేని ఉపాధి హామీ బిల్లును విరమించుకోవాలి

**గుంటూరుడిసెంబర్ 17( లక్ష్యం న్యూస్)**
2005 ఉపాధి హామీ చట్టం పీక నొక్కి, జాతిపిత మహాత్మా గాంధీ పేరు మార్చి, పేదల హక్కులను కాలరాస్తూ ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్లో పెట్టిన 2025 ఉపాధి హామీ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని, ఈనెల 20వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ను, గ్రామాల్లో ను నిరసన కార్యక్రమాలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం, సిఐటియు జిల్లా కమిటీలు పిలుపునిచ్చాయి. బుధవారం నాలుగు సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం అరండల్ పేటలోని గీతా రెజెన్సీలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు పాశం రామారావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పేదల హక్కులను కాలుస్తూ తీసుకువచ్చిన 2025 ఉపాధి హామీ బిల్లుకు వ్యతిరేకంగా జరిగే నిరసన కార్యక్రమాల్లో వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు, రైతులు, కౌలు రైతులు, పౌర సమాజం పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాన్ని వెనక్కు నెట్టాలని కోరారు. గత రెండు దశాబ్దాలుగా వ్యవసాయ కార్మికులకు పేద రైతులకు ఆత్మస్థైర్యాన్నిస్తూ ఆర్థిక స్వాలంబనకు మార్గం కల్పిస్తూ భూస్వామి బంధనాల నుండి స్వతంత్రతను కల్పిస్తూ గ్రామీణ ఆర్థిక సామాజిక చిత్రాన్ని మార్చడానికి దోహదపడిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 రద్దుచేసి ఆ స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవక మిషన్( గ్రామీణ్ )బిల్లు 2025ను తీసుకురావడం తీవ్రంగా ఖండించారు. 2005 సెప్టెంబర్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు భరిస్తే రాష్ట్రం



10 శాతం నిధులు మాత్రమే కేటాయించాలి నేడు ఈ స్థానంలో కేంద్రం 60 శాతం నిధులు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు కేటాయించాలి అని చట్ట సవరణ చేశారన్నారు. ఇప్పటికే రాష్ట్రం విడిపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయినా మన రాష్ట్రానికి ఇది సాధ్యపడుతుందా అని వారు ప్రశ్నించారు .రాబోయే కాలంలో ఉపాధి హామీ భారం అంతా రాష్ట్రాల మీదకే నెట్టి ఉపాధి హామీ చట్టాన్ని నీరు కార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. 2005 ఉపాధి హామీ చట్టం ప్రకారం 100 రోజులు పనులు పనిలేని రోజుల్లో పేద ప్రజలు కోరుకున్నప్పుడు ఎప్పుడైనా పనిచేయడానికి అవకాశం ఉన్నది .ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 2025 ఉపాధి హామీ చట్టం ప్రకారం 100 రోజుల పనిని పేదలు కోరినప్పుడు కాకుండా ప్రభుత్వం నోటిపై చేసిన ప్రాంతాలలో 60 రోజులు ఉపాధి పని చేయడానికి వీలులేదని సవరణ చేశారన్నారు. అలాగే వంద రోజులు నుండి 125 రోజులకు పెంచుతున్నట్లు ప్రభుత్వం చెబుతుంది కానీ కేంద్ర ప్రభుత్వం దానికి అనుగుణంగా నిధులు పెంచి గ్యారెంటీ ఇవ్వకుండా ఈ చట్టాన్ని పథకంగా మార్చి చట్టం యొక్క స్ఫూర్తిని దెబ్బతీశారని విమర్శించారు. కావున కేంద్రంలోని బిజెపి నాయకత్వన ఎన్డీఏ ప్రభుత్వం పేదలకు వ్యతిరేకంగా, కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలను మార్పు చేస్తుందని, అనేక త్యాగాల ఫలితంగా సాధించుకున్న చట్టాలను సైతం మార్చివేస్తుందని వారు దుయ్యబట్టారు .2025 ఉపాధి హామీ చట్టాన్ని ఉపసంహరించుకునే వరకు పేదలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని తెలిపారు .అలాగే ఈ నెల 20వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో గ్రామాల్లో ను విస్తృతంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి .లక్ష్మణరావు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, నాయకులు ఎన్. రాజేంద్ర తదితరులు పాల్గొన్నార

## ఏపీ సమస్యలపై తెలంగాణలో ఆందోళన...




హైదరాబాద్, డిసెంబర్ 17, లక్ష్యం న్యూస్:
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొందరు చేస్తున్న పనులు పార్టీకి చెడ్డ పేరు తీసుకొస్తున్నాయి. చాలామంది నేతలు ఏపీలో రాజకీయాలు చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణ మాత్రం పక్క రాష్ట్రాల్లో చేస్తున్నారు. అధినేత జగన్మోహన్ రెడ్డి వారంలో మూడు రోజులు పాటు తాడేపల్లి కి వచ్చి పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు. మిగతా నాలుగు రోజులు బెంగళూరుకు పరిమితం అవుతున్నారు. అయితే ఆయనను చూసి ఇప్పుడు కొత్తగా యాంకర్ శ్యామల లాంటి వారు సైతం ఏపీని తొంగి చూడడం లేదు. హైదరాబాదులో ఉంటూ ప్రత్యేక వీడియోలు విడుదల చేస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై అధికార ప్రతినిధి హోదాలో ఇలా వీడియోలు తీసి మీడియాకు అందిస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అంతవరకు ఓకే కానీ.. ఏకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను సైతం హైదరాబాదులోనే.. అది కూడా తాను నివాసం ఉంటున్న కూకట్పల్లి ప్రాంతంలోనే నిర్వహిస్తుండడం మాత్రం కాస్త అతిగా మారుతుంది.సోషల్ మీడియావచ్చాక రాజకీయ పార్టీల తీరు మారింది. ఆ పార్టీ కార్యక్రమాల తీరు కూడా మార్చేశారు. ఎక్కడో విదేశాల్లో ఉంటే సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాకు జత చేస్తున్నారు. మెయిన్ మీడియా కూడా అదే వీడియోను ప్రసారం చేసి వారికి ఎనలేని ప్రచారం కల్పిస్తోంది. అయితే పెద్ద నేతలు వరకు ఓకే కానీ అధికార ప్రతినిధి హోదాలో.. పనిచేస్తున్న యాంకర్ శ్యామల లాంటి వారు కూడా ఇలా చేయడం ఏంటి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక ప్రశ్న వినిపిస్తోంది. పైగా ఆమెకు ఆర్థిక ప్రయోజనం ఉందన్న టాక్ ఉంది. జీతాల రూపంలో సేవలు అందిస్తున్నారు అన్న మాట వినిపిస్తోంది.ఇటీవల పిన్నెల్లి బ్రదర్స్ అరెస్టయ్యారు. అయితే ఆమెకు ఆ విషయం తెలియదు అన్నట్టు ఉంది. వారు రెండు రోజుల క్రితం అరెస్టు అయితే.. ఆమె నిన్ననే కారుమూరి వెంకటరెడ్డి అనే నేత కలిసి కూకట్పల్లిలో ఆందోళన చేశారు. అంతకు ముందు కూడా ఆమె ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఒక ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు హైదరాబాదులో. అక్కడే సంతకాల సేకరణ చేపట్టారు. అయితే ఆమె ఏపీ రాజకీయాల గురించి మాట్లాడుతూ హైదరాబాదులో ఉంటున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం తన బుల్లితెర కెరీర్ ను వదులుకున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నుంచి కొంత మొత్తం జీతం అందుకుంటున్నారన్న టాక్ ఉంది. అందుకే కాబోలు హైదరాబాదు నుంచి తన రాజకీయాలను సాగిస్తున్నారు. అయితే తమకు అలాంటి అవకాశం కల్పించాలని ఇప్పుడు వైసీపీ నేతలు పార్టీ హై కమాండ్ ను కోరుతున్నారు. ఎక్కడో వ్యాపారాలు చేసుకుంటూ రాజకీయం చేస్తాము అంటూ సెటైర్లు వేస్తున్న వారు ఉన్నారు.

## జేమ్స్ కామెరాన్, ఎస్ఎస్ రాజమౌళి మధ్య సినిమా సంభాషణ ? అవతార్: ఫైర్ అండ్ ఆష్ పై ఉత్సాహం

ప్రపంచ సినిమా దిగ్గజులు జేమ్స్ కామెరాన్, ఎస్ఎస్ రాజమౌళి కలిసి అవతార్ ఫ్రాంచైజీలో రాబోయే చిత్రం అవతార్: ఫైర్ అండ్ ఆష్ గురించి చర్చించారు. ఈ సంభాషణలో భారీ స్థాయి కథనాలు, సృజనాత్మక ప్రక్రియలు, చిత్ర విడుదల సమయంలో వచ్చే ఆందోళనల గురించి బహిరంగంగా మాట్లాడారు.అవతార్: ఫైర్ అండ్ ఆష్ చూసినప్పుడు రాజమౌళి “థియేటర్లో పిల్లవాడిలా చూస్తుండిపోయాను” అని వ్యాఖ్యానించారు. కామెరాన్ సినిమాటిక్ స్పెక్టాకిల్ను మరింత అభివృద్ధి చేస్తూనే భావోద్వేగాలను కేంద్రంగా ఉంచడాన్ని ప్రశంసించారు. హైదరాబాద్లో అవతార్ ఐమాక్స్లో ఏడాది పాటు ప్రదర్శించబడిందని రాజమౌళి పేర్కొన్నారు. అవతార్ ఫ్రాంచైజీ ఇమ్మర్సివ్ బిగ్ స్క్రీన్ అనుభవాలకు బెంచ్మార్క్గా ఉందని ఆయన అన్నారు.కామెరాన్ కూడా రాజమౌళి సినిమాటిక్ విజన్ను అభినందించి, భారతీయ దర్శకుడి ఫిల్మ్ సెట్ను సందర్శించాలని కోరిక వ్యక్తం చేశారు.20బిష్త్ర సెంచరీ స్టూడియోస్ నుంచి అవతార్: ఫైర్ అండ్ ఆష్ డిసెంబర్ 19న భారతదేశంలో 6 భాషల్లో (ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ) విడుదల కానుంది.

## దేహానికి ఆహారం.. ఆత్మకు పరమాత్ముని శక్తి

## అవసరంశాంతి, నెమ్మదితోనే ఆనందకర జీవితం సాధ్యం

## ధ్యాన సాధన ద్వారా శారీరక మానసిక ఉత్తేజం

## రాజయోగిని బీ.కే.గీత దీదీ



**కడప బ్యూరో డిసెంబర్17లక్ష్యం న్యూస్:**
దేహానికి ఆహారం ఎలా అవసరం అవుతుందో ఆత్మకు పరమాత్ముని శక్తి అలాగే అవసరమని ఆత్మకు శక్తి సుప్రీం గాడ్ ఆఫ్ శివ అని ఆంధ్ర కర్ణాటక సబ్ జోన్ అదనపు బాధ్యులు రాజీయోగిని బి.కే.గీత దీదీ అన్నారు. బుధవారం నగరంలోని కడప ఓంశాంతి నగర్ సేవా కేంద్రంలో ప్రత్యేక రాజయోగ ధ్యానం మహిళలకు నిర్వహించారు.రాజయోగిని బి.కే.గీత దీది ఆధ్వర్యంలో 3 రోజులు జరుగు దివ్య దర్శనీయ మూర్తిగా తయారుచేసే తపస్య భట్టి (అనగా ప్రత్యేక రాజయోగ మెడిటేషన్) కార్యక్రమం రెండవ రోజు కొనసాగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కడపలోని ఓం శాంతి నగర్ లో ఈనెల 16 నుంచి 18 వరకు తపస్య భట్టి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గృహస్థ ధర్మంలో ఉన్న మహిళలు 200 మందికి పైగా తపస్య భట్టి కార్యక్రమానికి రావడం సంతోషకరమన్నారు. బ్యాటరీ కి శక్తి కావాలంటే రీఛార్జ్ చేయాలని అలాగే శరీరాన్ని రీఛార్జ్ చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.తద్వారా గృహస్థ ధర్మంలో ఉన్న వారికి శాంతి,నెమ్మదితో పాటు ఆనందకర జీవితం లభిస్తుందన్నారు. బ్రహ్మ వత్సలు తమ కుటుంబాలను వదిలి మూడు రోజులపాటు విలువైన సమయాన్ని కేటాయించి జగన్మాతలుగా విశ్వ పరివర్తమైన వ్యక్తులుగా మారడం హర్షనీయమన్నారు. తద్వారా వీరంతా తమ ఇంటిలోని పరివారం అందరిని ఇంటిని చక్కదిద్దుకుంటారని తెలిపారు. అనంతరం కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ రాజయోగిని బి.కె.విజయ దీదీ కరీంనగర్ నుండి వచ్చిన రాజయోగిని బి.కే. మనీషా దీదీ లు మాట్లాడుతూ స్వయం ఉన్నతి కోసం తపస్య భట్టి లాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం ద్వారా ప్రపంచమంతా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరమాత్ముడు సర్వశక్తిమంతుడని ఆయనలో మనము మమేకం కావాలని సూచించారు. మానవుల బలహీనతల వల్ల అశాంతి, దుఃఖం కలుగుతాయని, ఆధ్యాత్మిక జ్ఞానం పెంపొందించుకోవడం ద్వారా ప్రశాంతత లభిస్తుందన్నారు. స్వపరివర్తనే విశ్వ పరివర్తన అని వివరించారు. మనలోని బలహీనతలపై విజయం సాధించినప్పుడే మనిషి పరిపూర్ణ మానవుడు అవుతారని చెప్పారు. ఇతరులు మారాలి ఆ తర్వాత మనం మారుతాము అని కాకుండా.. ముందుగా మనమే మారాలని ఉద్బోధించారు. 1936లో ఒక వ్యక్తి ద్వారా ప్రారంభమైన ఓం శాంతి సేవా కేంద్రాలు విస్తరించాయని ప్రస్తుతం 10 లక్షల మంది ఇందులో సభ్యులుగా ఉన్నారని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో బ్రహ్మ కుమారి అక్కయ్యలు ఈశ్వరి,నందిని, ప్రదీప, కావ్య,సెంటర్ మీడియా ఇన్చార్జ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నవులూరు గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా



**మంగళగిరి డిసెంబర్ 17 (లక్ష్యం న్యూస్)**
నవులూరు గ్రామం కొత్త వాటర్ ట్యాంక్ సెంటర్లో పాస్టర్ సంకటి దాసు బాబు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ సమాజం భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది..ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ, యేసుక్రీస్తు బోధనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రేమ, శాంతి, క్షమ, సోదరభావాలు ప్రతి ఒక్కరి జీవితంలో నిత్యం నిలవాలన్నారు.పాస్టర్ సంకటి దాసు బాబు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తూ, గ్రామ ప్రజల శ్రేయస్సు, రాష్ట్రాభివృద్ధి కోసం దైవ ఆశీస్సులు కోరారు. క్రిస్మస్ సందేశంతో పాటు కీర్తనలు, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు నిర్వహించడంతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణ ఏర్పడింది.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, పాస్టర్లు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. చివరగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమం శాంతియుతంగా ముగిసింది.

## ఆగని పైరసీ...

హైదరాబాద్, డిసెంబర్ 17, లక్ష్యం న్యూస్:
ఐబొమ్మ రవిపై పోలీసులు 4 రకాల కేసులు నమోదు చేశారు. ఇప్పటికే అతన్ని రెండుసార్లు కస్టడీలోకి తీసుకొని ప్రశ్నించారు. అది ఏమాత్రం చాలలేదని చెబుతూ.. మళ్లీ కస్టడీ కోరారు. దాంతో కోర్టు.. 4 కేసుల్లోనూ కస్టడీకి అనుమతించింది. ఒక్కో కేసుకూ 3 రోజుల చొప్పున.. 12 రోజులు కస్టడీకి అనుమతించింది. అందువల్ల పోలీసులు గురువారం నుంచి మళ్లీ రవిని కస్టడీలోకి తీసుకొని ప్రశ్నించడం మొదలుపెడతారు. ఇదంతా ఓకే.. కానీ అసలు సమస్య సాల్వ్ అవ్వలేదు.రవి అరెస్టు తర్వాత పైరసీ ఎక్కడా ఆగలేదు. కొత్తగా రిలీజ్ అవుతున్న అన్ని సినిమాలూ ఎప్పట్లాగే పైరసీ అవుతున్నాయి. ఒక్క సినిమా కూడా పైరసీ అవ్వకుండా ఆగింది లేదు. మరి రవిని అరెస్టు చేసి పోలీసులు సాధించింది ఏంటి? అనే ప్రశ్న వస్తోంది. అసలు పైరసీ ఎందుకు ఆగట్లేదు అనేది మనం లోతుగా ఆలోచించాల్సిన విషయం. ఎందుకు అంటే.. రవి.. ఏ కొత్త సినిమానూ డైరెక్టుగా పైరసీ చెయ్యలేదు. అంటే.. థియేటర్కి వెళ్లి.. రహస్యంగా వీడియో రికార్డులు చెయ్యడం వంటివి రవి చెయ్యలేదు. అతను ఇతర పైరసీ సైట్ల నుంచి పైరసీ సినిమాల్ని తీసుకొని.. ఐబొమ్మ వెబ్సైట్లో అప్లోడ్ చేశాడు. అందువల్ల అసలు పైరసీ సైట్లు అలాగే ఉన్నాయి. వాటిని పోలీసులు బ్రేక్ చెయ్యలేకపోతున్నారు. రవి దొరకగానే.. అతనే పైరసీ కింగ్ అని చెప్పారు. కానీ.. అతను పైరసీ మాఫియాలో చిన్న పార్ట్ మాత్రమే.మనకు ఇంకో డౌట్ రావచ్చు. ఓటీటీలో సినిమాల్ని అతను పైరసీ చేసేవాడు కదా. ఇక ఇప్పుడు ఆ పైరసీ ఆగిపోయినట్లే కదా అని. అంత లేదు. ఆ పైరసీ కూడా ఆగలేదు. రవి ఏం చేసేవాడంటే.. ఆఖీఓ టెక్నాలజీని వాడేవాడు. దీని ద్వారా ఓటీటీ సినిమాలను ప్లే చేస్తూ.. స్క్రీన్ రికార్డ్ చేసేవాడు. అదే సమయంలో.. ఆడియో కూడా రికార్డ్ అయ్యేది. అలా రికార్డ్ అయిన సినిమాల్ని ఐబొమ్మ, బొప్పం వెబ్సైట్లలో అప్లోడ్ చేశాడు. రవి అరెస్టు అయిన తర్వాత కూడా ఓటీటీ సినిమాలు పైరసీ అవుతూనే ఉన్నాయి. చాలా మంది ఆఖీఓని వాడి.. పైరసీ చేస్తున్నారు. అంటే.. రవి అనే వ్యక్తి.. ఈ పైరసీ మాఫియాలో కింగ్ కాదు. అతని అరెస్టుతో పోలీసులు సాధించేది ఏమీ లేదని తేలిపోతోంది.